ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 203 | విజయవాడ, జనవరి 24, 1968 బుధవారం | 6 పేజీలు 12 పైసలు

mm FOAM
M.M. RUBBER CO (P) LTD MADRAS
the foam rubber of exclusive quality
దుప్పట్లు
దిండ్లు
ట్రావెలింగ్ కిట్స్
కుషన్స్
డీలర్స్:
శివాకమర్షియల్ కార్పొరేషన్
రైల్వేస్టేషన్ రోడ్డు
గుంటూరు-1
ఫోన్ 856 (ఆఫీస్) 1326 (రెసి) GEMINI

శ్రీ వాణీ సాహిత్య పజిలు
నం. 3 కి సొల్యూషన్

అడ్డము : 1. శ్రీవేంకటేశ్వరుడు 5. వట్టము 6. వాణి 7. ముది 9. కోపి 12. ఉపకారము 14. లగ్గ 15. బాపడు 17. బోధన 20. వలాయనము 23. కవి 24. నిరి

నిలువు : 1. శ్రీరంగము 2. కరుణ 3. రుద్రాణి 4. కర్దము 6. వాసి 8. దివకడుదు 9. కోయిల 10 కావిళము 11 పేడు 13. రసజ్ఞత 16. ధామ 18. వక్రము 19. లాక 21. లావు 22 ముని

N.B. పజిలు లిస్టు 4 వ పేజీలో చూడవలెను

బెంగుళూరులో హిందీవ్యతిరేక ప్రదర్శకులపై కాల్పులు

నగరంలో 1500 మందితో కూడిన ఉద్రిక్త సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసుల చర్య

పెక్కుచోట్ల చెలరేగిన అల్లరులలో ఐదుగురి మృతి

బెంగుళూరు, జనవరి 23 — దాదాపు 1500 మంది హిందీ వ్యతిరేక ప్రదర్శకులపై నేడిక్కడ పోలీసులు కాల్పులు జరపగా ఐదుగురు మృతి చెందారు. ఈ ప్రదర్శకులలో అధిక సంఖ్యాకులు విద్యార్థులు.

నగరంలో రెండు ప్రాంతాలలో పోలీసులు నేటి మధ్యాహ్నానికల్లా అ రౌండ్లు కాల్పులు జరిపారు.

లాఠీలు, బాష్పవాయువు ఏమాత్రమూ కాగా, కాపు కాల్పులు జరిపినట్లు పోలీసు అధికారులు తెలియజేశారు.

మూడు బస్సుల దగ్ధం

ప్రదర్శకులు మూడు బస్సులను దగ్ధం చేశారు. వీటిలో ఒకటి డబుల్ డెక్కర్.

నగరంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడి వున్నది. పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

అల్లర్లు మొదట్లో నేటి ఉదయం నిర సింహరావు రోడ్డులోనూ, వీటి మార్కెట్ సమీపంలోని వీల్వర్ జూబ్లీవార్డు రోడ్డులోనూ ప్రారంభమైనవి. ఈ రెండు రోడ్డు వీటి మార్కెట్టు నుంచి బయలుదేరి టౌన్ హాల్ వద్ద కలుస్తవి.

ఈ అల్లర్లకు మొదటి వివరాలు ఇంకా తెలియలేదు అయితే బస్సులను తగలబెట్టడంతో అల్లర్లు ప్రారంభమైనట్లు పోలీసులు తెలియజేశారు. ఈ ప్రాంతంలో జరిగే బస్సులను ఇవి సంహరించాయి.

వీటి మార్కెట్టు యూనివర్సిటీకి రెండు మైళ్ళ దూరంలో వున్నది.

పోలీసులు దాదాపు మధ్యాహ్నం ఒంటి గంటకు కాల్పులు జరిపారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం కూడా జరిపారు.

అక్కడికి రెండు వర్తకాగుల దూరంలో టౌన్ హాల్ సమీపంలో వున్న పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ కార్యాలయానికి వున్న నత్రికా ప్రతినిధులకు తూటాల తూటాలు ధ్వని. బాష్పవాయు ప్రయోగం జరిపినట్టిదం వినవచ్చాయి.

పార్కు ప్రాంతంలో ప్రదర్శకుల సంఖ్య బలం మరింత పెరిగి పోతున్నట్లు. వారు పోలీసులపై పెద్ద ఎత్తున రాళ్ళు రువ్వుతున్నట్లు వార్తలు నూదిస్తున్నవి.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు 30 నిమిషాలలో అయిదు రౌండ్లు తుపాకి కాల్పులు జరిపి, పెక్కు బాష్పవాయువు షెల్స్ ప్రయోగించారు

రెండు గంటలకు మరొక తూటా పేల్చారు. పెక్కుసార్లు లాఠీ ప్రయోగాలు కూడా జరిపారు.

పోలీసు అధికారుల కథనం

యూనివర్సిటికి సమీపంలో జరిగిన కృష్ణరాజ పర్కులి వద్ద విద్యార్థులు హెచ్చు సంఖ్యలో గుమికూడి, పాలిటెక్నిక్ వద్ద కొన్ని కొయ్యా ముక్కలను ప్రోగుచేసి వాటికి నిప్పు అంటించడంతో అల్లర్లు ప్రారంభమైనట్లు పోలీసు అధికారులు తెలియ జేశారు.

పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపి వారిని తరిమి వేశారు అయితే విద్యార్థులు ప్రభుత్వ అర్ట్స్ కాలేజి అవరణలో గుమిగూడి పోలీసులపైన దారిన పోయే వాహనాలపైన రాళ్ళు రువ్వారట.

వారిని తరిగి తరిమికొట్టగా, ప్రదర్శకులు మళ్ళీ సెయింటిమార్తా అస్పత్రివద్ద ప్రోగై, ఒక బస్సును ఆపి, దానిలోని ప్రయాణీకులనుదించి, దానిపై పెట్రోలోపోసి నిప్పంటించారట.

అక్కడనుంచి పోలీసులు వారిని తరిమి కొట్టగా, ప్రదర్శకులు సందులు, గొందులు గుండా పరుగెత్తి పోలీసులపై రాళ్ళు విసిరారట.

బాష్పవాయు ప్రయోగంవల్ల కూడా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులు రెండవసారి కాల్పులు జరిపినట్లు ఒక పోలీసు ఉన్నతాధికారి తెలియజేశారు.

కమిషనర్ పరిస్థితిని గురించి వైస్రాయ్‌కు తెలియజేశారు. ఆయన తానేమీ చేయజాలనని కమిషనరే తనకుతోచిన విధి వ్యవహరించుకోవాలని చెప్పినట్లు తెలుస్తున్నది.

విద్యుత్తీవలె, నేరుకూడా హర్షణ పోలీసులకు విద్యార్థులకు మధ్యనేగాని, ప్రజలకు ఇందులో ప్రమేయంలేదట అయితే నేడు హైస్కూలు విద్యార్థులుకూడా ప్రదర్శనలలో పాల్గొన్నారు.

18 మంది అరెస్టు

బస్సులను తగుల బెట్టిన సంఘటనలో పదిహేనుగురు తలదాచ్చ అరోపణపై పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు.

బెంగుళూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ ఎ. వీరాంధ్ర కళాశాల లిమిటెడ్ వెలువ ప్రకటించినట్టుకి విద్యార్థులు కాలేజీముందు హెచ్చుసంఖ్యలో చేరారు. పోలీసులు గట్టి బందోబస్తులు ఏర్పాటు చేశారు.

(మరి కొన్ని వార్తలు 6 వ పేజీలో)

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనే నిమిత్తం హరియానా నుంచి వచ్చిన జానపద నృత్య కళాకారుల బృందం ఢిల్లీలో రిహార్సల్ చేస్తున్న దృశ్యం

లోకంతీరు

"మన మహర్షులకు అమెరికాలో మంచి గిరాకీగా వుందట. వీరందర్ని అక్కడికి పంపించేస్తే కావలసినంత విదేశీ మారకం!"

జకర్తాలో యువకుల ప్రదర్శనలు

జకర్తా, జనవరి 23 — మూడు వేల మందికిపైగా ఇండోనీషియన్ యువకులు "ఆకలితో అలమటిస్తున్నాము" అని నినాదాలు చేస్తూ పైన్యాన్ని భాధలు చేయకుండా ప్రెసిడెంటు జనరల్ సుహార్తో కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్ళారు.

తెల్ల యూనిఫారంలో వున్న ఈ యువకులు ధరించిన, పెడుగుదలను అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు.

అవినీతి కిరోధక సంఘం అధ్యక్షులైన అటార్నీ జనరల్‌కు వ్యతిరేకంగా వీరు ప్రదర్శనలు జరిపారు. "అవినీతి నిరోధక బృందం నిలిపివేయడంలేదు" అనే నినాదాలు వ్రాసిన అట్టలను వారు చేబూనారు.

యువకులు కార్లలో ప్రధాన వీధులలోకి వచ్చారు. వారిని అరికట్టడానికి పైన్యం చేసిన ప్రయత్నం విఫలమైనది.

ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పైనికులు, పోలీసులు వచ్చారు కాని యువకులను అడ్డడానికి ఎట్టి ప్రయత్నం చేయలేదు.

బీహార్ అసెంబ్లీలో బలాబలాల పరీక్షకు ప్రతిపక్షం సంసిద్ధత

పాట్నా, జనవరి 23 — బీహార్ ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం రేపు చర్చకు రావడానికి ముందుగానే అసెంబ్లీలో బలాబలాలను తేల్చుకొనడానికి కాంగ్రెసు - శోషిత్‌దళ్ సమాయత్తమౌతున్నది.

ఉభయ పక్షాల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానానికి సవరణ ప్రతిపాదించడం ద్వారా బలాబలాలను తేల్చుకోవాలని ప్రతిపక్షం యత్నిస్తున్నది.

మంత్రి తన ప్రసంగంలో మంత్రివర్గాన్ని అధిక సంఖ్యాకుల బలపరచడం లేదన్న అంశాన్ని తెస్తూ సవరణ ప్రతిపాదించడం ద్వారా బలాబలాలను తేల్చుకోవాలని ప్రతిపక్షం యత్నిస్తున్నది.

కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు విన్ను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, హోం మంత్రి శ్రీవై. బి. చవాన్‌లకు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు తాను కేంద్రనాయకులకు టెలిగ్రాములు పంపినట్లు అయన తెలియజేశారు.

ప్రస్తుత ప్రభుత్వం పడిపోతే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టవచ్చునన్న కొత్త ఎత్తికలంలో వచ్చిన వార్తలు అధారరహితమని, దురుద్దేశంతో కూడినవని పి. సి. సి అధ్యక్షుడు శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

శ్రీ బి. పి. మండల్ ప్రకటన

ప్రస్తుత మంత్రివర్గం పడిపోయినప్పుడు తాను ముఖ్యమంత్రి కావడం ఏ కోశానా ఆసలేని శోషిత్‌దళ్ నాయకుడు శ్రీ బి. పి. మండల్ పేర్కొన్నారు.

తాను ముఖ్యమంత్రిని కావలసరడంలో తనకెట్టి సందిహంలేదు అయిన ఒక ఎత్తికా గోషిలో చెప్పారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏర్పడే అవకాశాలు లేవని శ్రీ మండలే చెప్పారు.

రాష్ట్రంలో మిస్రా పదవిత్యాగాన్ని ఏర్పాటు చేయగల శక్తి సామర్థ్యాలు తమకు కలవని అయన స్పష్టం చేశారు. గవర్నర్ నిష్పాక్షికంగా వ్యవహరించగలరని తమకు నమ్మకం విశ్వాసం కలదని అయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి సూచన

కొందరు కాంగ్రెసువాదులు తాను ముఖ్యమంత్రి పదవి పొందుతున్నట్టు వచ్చిన ఆరోపణలపై ప్రధాని, హోంమంత్రి, రాష్ట్రపతి స్పష్టమైనరీతిగా విచారణ జరపాలని ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా విన్నవించారు.

కేరళ ప్రభుత్వానికి చెందిన దాదాపు 21 వేల మంది స్థిరపని తరగతి ఉద్యోగులు ఫిబ్రవరి 14 వ తేదీలోగా తమ కోర్కెలను అమోదించకపోతే సమ్మె చేయగలమని ప్రభుత్వానికి తెలియజేస్తూ తీర్మానించినట్లు కొచ్చిన్ వార్త.

పశ్చిమాసియా సమస్య

ప్రధాని ఇందిరాగాంధీతో ప్రెసిడెంట్ టిటో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 23 — యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, శ్రీమతి ఇందిరా గాంధి నేటి ఉదయం రాజధానిలో లాంఛనంగా రాజకీయ సంభాషణలు ప్రారంభించారు.

ఈ చర్చలు దాదాపు రెండుగంటల పాటు జరిగినవి.

దూరప్రాచ్యంలో పరిస్థితిని గురించి వీరిద్దరూ ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది.

ఎర్రసీ ఆసియా పరిస్థితిపై కూడా వీరు పరస్పరం అభిప్రాయాలను తెలుసుకొన్నారు.

అలీన సమస్యలపై ఇండియా, యుగోస్లావియా ప్రతినిధి వర్గాల మధ్య మంత్రుల స్థాయిలో రేపటినుంచి రెండు రోజులపాటు చర్చలు జరపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఏడు అదనపు విభాగాలు అమోదించిన తర్వాత జనవరి 22 వ తేదీన కేరళ అసెంబ్లీ సమావేశం నిరవధికంగా వాయిదా పడినట్టు తిరువనంతపురం వార్త.

చంద్రగోళానికి మానవుని చేరవేసే రోదసీ నౌకా ప్రయోగ వైఫల్యం

అవరోహణ యంత్ర పరిక్షా విన్యాసంలో అపజయం కలిగినట్టు అమెరికా ప్రకటన

కేప్ కెనెడీ, జనవరి 23 — అమెరికా స్థానిక కాలమానంప్రకారం నిన్న సాయంత్రం నాలుగు గంటలకు "అపోలో-5" రోదసీ నౌకను విజయవంతంగా భూకక్ష్యలోకి ప్రయోగించింది.

అయితే, 1970 నాటికి చంద్రగోళానికి మానవుని తీసికొని వెళ్ళడానికి అనువుగా రూపొందించిన ఈ వినూత్న అంతరిక్ష నౌక తన లక్ష్యానుసారంగా ఒక అపూర్వమైన, అత్యంత కిష్టమైన పరీక్ష విన్యాసాన్ని చేయడంలో విఫలమైనదని, అవరోహణకు ఉపయోగించే ఇంజన్‌ను నడపడంలో అది కృతకృత్యం కాలేక పోయినదని ఇక్కడ అమెరికన్ శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

ఈ అపూర్వ ప్రయోగ కార్యక్రమం ప్రకారం చంద్రమండలం చుట్టూ తిరిగే రోదసీ నౌక నుంచి "లూనారి మాడ్యూల్" విడిపోయి తన అవరోహణ, ఆదిరోహణ యంత్రాలను నడపుకొనడం ద్వారా చంద్రమండలంమీద దిగి, తిరిగి అక్కడ నుంచి అసలు రోదసీ నౌకలోకి చేరుకొనవలసి వుంటుంది.

ఈ ప్రయోగ విన్యాసాలు అపోలో నౌకను భూకక్ష్యలోకి పంపి, "లూనార్ మాడ్యూల్" యంత్రాలను ప్రయోగించడంలో చేసిన ప్రయత్నం విఫలమైంది.

"లూనారి మాడ్యూల్" కిరాయంకంగా భూప్రదక్షిణం చేస్తూ అస్ట్రేలియా మీదుగా పెసుతున్న సమయంలో అవరోహణకు అవయోగించే ఇంజన్‌ను ప్రేల్చుకొనాలన్న రేడియో సంకేతాలను స్వీకరించలేకపోయి, అది తన విన్యాసాన్ని చేయడంలో అపజయాన్ని పొందిందని రోదసీ అధికారులు ప్రకటించారు.

ఈ విన్యాసాన్ని చేయడం విజయాన్ని సాధించి వుండే చంద్రమండలం చుట్టూ తిరుగుతున్న రోదసీ నౌక నుంచి "లూనార్ మాడ్యూల్" విడిపడి, తన అవరోహణ యంత్రాన్ని నడుపుకొనడం ద్వారా చంద్రమండలం మీద దిగడం సురక్షితం కాగల దన్న విషయం ఎరుపరిచేదిగా వుండేది.

భూమిమీదనుంచి పంపిన రేడియో సందేశాలను స్వీకరించిన పిమ్మట "ఆస్ట్రోనాట్ రోదసీలో" తన అవరోహణ యంత్ర పరిక్షను సకాలంలో ప్రేల్చుకొనలేకపోయినట్టు కాని నిష్టమైన కాలంవరకు మండుతూ వుండడానికి బదులు అది ఏమువెంటనే ఆగిపోయినట్టు కాన్సర్వేటరీలో లభించిన విన్యాసాలు తెలియచేశాయి.

అపోలో రోదసీనౌక ప్రయోగ ప్రధాన లక్ష్యం, లూనారి మాడ్యూల్ అవరోహణ యంత్రాలను నడపడంలో పరీక్ష విన్యాసాలను నిర్వహించడమే. ఈ విన్యాసాలు అపూర్వమైనవి. అత్యంత క్లిష్టమైనవి.

ప్రయోగ వివరాలు

అమెరికా వినూత్న భూకక్ష్యలోకి ప్రయోగించిన అపూర్వమైన రోదసీనౌక బరువు 16 టన్నులు. దీని సహాయంతో చంద్రమండలానికి 1970 నాటికల్లా మానవుని పంపడం సాధ్యం కాగలదని అమెరికన్ శాస్త్రజ్ఞులు ఆశిస్తున్నారు.

ఈ పినూత్న రోదసీనౌక పక్షుకాకారంలోలేదు. అది చంద్రమండలం చుట్టూతిరిగే రోదసీ నౌకనుంచి ఇద్దరు యాత్రికులతో విడివడి చంద్రగోళం మీదకు వెళ్ళి, తిరిగి తన మాతృనౌకలో చేరగలదని విశ్వసిస్తున్నారు.

నౌకిక కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం నాలుగు గంటలకు ఈ విచిత్ర వాహనాన్ని 16 లక్షల పౌనుల కాలర్ రాకెట్ సహాయంతో భూకక్ష్యలోకి పంపారు.

ఈ ప్రయోగం అపూర్వమని, అత్యంత సంక్లిష్టమని అమెరికన్ శాస్త్రజ్ఞులు అభివర్ణించారు.

లూనార్ మాడ్యూల్ అవరోహణ, ఆదిరోహణ యంత్రాలు ఇంతకు ముందెన్నడు రోదసిలో ఎరుపరిచి కాలేదు.

పశ్చిమ సిసిలీలో భూకంపం రాగా నిర్వాసితులైన వేలాదిమంది కాలాదారులు అరిక వర్షాలవల్ల తమ శాశ్వతగృహాలు జలమయమైనందున తిరిగి తమ నగరాలకు తరలి వెళుతున్నట్లు పారిస్కో వార్త.

ప్రధాని కోసిగిన్‌తో హెరాల్డ్ విల్సన్ చర్చలు ప్రారంభం

మాస్కో, జనవరి 23 — బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిన్న ఇక్కడకు వచ్చిన వెంటనే ప్రధాని కోసిగిన్‌తో ప్రపంచ సమస్యలపై సంభాషణలు ప్రారంభించారు.

ప్రధాని విల్సన్ మాస్కోలో దిగిన గంటలోపుగానే క్రెమ్లిన్ భవనంలోని ప్రధాని కార్యాలయంలో ఈ చర్చలు ప్రారంభమైనవి.

దక్షిణ దూరతంలో వియాను ఉత్పత్తి విరుగకంటె ఈ ఏడాదిలో 4 లక్షల 50 గ్రాముల మేరకు తగ్గినట్టు కొచ్చిన్ వార్త.

ఫ్రంట్ ప్రభుత్వాలపట్ల కాంగ్రెసు పార్టీ వైఖరి

హైదరాబాద్ తీర్మానంపై ప్రతిపక్షాల దుష్ప్రచారానికి శ్రీ సాదిక్ అలీ ఖండన

న్యూఢిల్లీ, జనవరి 23 — కాంగ్రెసేతర ప్రభుత్వాలు పనిచేస్తున్న తీరును గురించి హైదరాబాద్ మహాసభలో జరిగిన చర్చ "ఫ్రంట్ ప్రభుత్వాలను పడగొటడానికి కాంగ్రెసు పార్టీ రూపొందించిన వ్యూహంలో ఒక భాగమని" ప్రతిపక్షాలు చెప్పడం అనుచితమని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పేర్కొన్నారు.

హైదరాబాద్ మహాసభ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాన కాంగ్రెసు కమిటీలకు పంపిన సర్క్యులరులో అయన ఈ విషయాన్ని వివరించారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలను ఎదిగొట్టే ఉద్దేశం కాంగ్రెసుకు ఎన్నడూ లేదని ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

పరిస్థితి తీవ్రతతో గమనించి, ప్రజలను అప్రమత్తులను చేయడం పెక్కు రాష్ట్రాలలో పెద పార్టీగా వున్న కాంగ్రెసు పార్టీ బాధ్యత అని ఆయన అన్నారు.

పరిస్థితి ఇలా వుండగా, ప్రధాని విల్సన్ మాస్కోలో దిగిన గంటలోపుగానే క్రెమ్లిన్ భవనంలోని ప్రధాని కార్యాలయంలో ఈ చర్చలు ప్రారంభమైనవి.

కేంద్ర ప్రభుత్వానికి 31 వేల మంది స్థిరపని తరగతి ఉద్యోగుల సమ్మె నోటీసు

ఉప ప్రధాని బొమ్మల దహనం

నేటి ఉదయం విద్యార్థులు ఆయన రాజధాని పెట్రికి ఎదుట ఉప ప్రధాని మొరార్జీ దేశాయి బొమ్మలను రెండింటిని తగులబెట్టారు.

రోడ్డుమీద "మొరార్జీ దహనం" అని వ్రాశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, పోలీసు కమిషనర్ స్వయంగా ఎదిగితిని అదుపులో వుంచడానికి ప్రయత్నిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలను పడగొటడానికి కాంగ్రెసు పార్టీ రూపొందించిన వ్యూహంలో ఒక భాగమని" ప్రతిపక్షాలు చెప్పడం అనుచితమని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పేర్కొన్నారు.

కాంగ్రెసు పార్టీ అత్మ పరిశోధన చేసుకొనడం అవసరమని, అది బాగా పనిచేసే ఉట్టు చూడాలని కొంత మంది పేర్కొన్నప్పటికీ అభిప్రాయాలలో కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ కీలకంచేశారు.

దేశపై దర్శించి తీసుకున్న ఒక తీర్మానం రూపొందించడం భావ్యం కాదని, భావించి, సంస్థ పనిచేస్తున్న తీరును పరిశీలించి, పని పద్ధతి చేయడానికి చర్యలను సూచించవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షులు ఒక కమిటీని నియమించాలని వర్కింగ్ కమిటీ విజ్ఞప్తి యించినట్లు అసర్క్యులరులో పేర్కొన్నారు.

ఆ కమిటీ సూచనలను ఎ ఐ సి సి పక్ష సమావేశంలో ప్రతిపాదించడం జరుగుతుందని అయన అన్నారు.

బీహార్ అసెంబ్లీలో శ్రీ కె.బి. సహాయ్‌పై హక్కుల తీర్మానం

బీహార్ అసెంబ్లీలో ప్రతిపాదన

పాట్నా, జనవరి 23 — బీహార్ అసెంబ్లీలో నేడు వర్తారి హరిహరసింగ్, శ్రీఇంద్రామెహతా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్‌పై తెచ్చిన హక్కుల తీర్మానాన్ని చర్చించడానికి స్పీకర్ శ్రీ ధనిక్ లాల్ మండల్ అనుమతించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సచ్చిదానంద సింగ్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, యూనైటెడ్ ప్రంట్‌నుంచి కోషిత్ దళ్ కాంగ్రెసులోకి మారినందుకు ఇద్దరు సభ్యులకు శ్రీ సహాయ్ లంచమిచ్చినట్టు ఆరోపించారు.

వర్తారీ హరిహరసింగ్, శ్రీ ఇంద్రామెహతా శ్రీ కె. బి. సహాయ్‌ల చర్య పిఠాపాకుల్కు లంగరమనదని శ్రీ సింగ్ వాదించారు.

కాంగ్రెసువ్యక్తులైన శ్రీ సింగ్, శ్రీ మెహతాలను వాటింగ్ చేయడంనుంచి విరంచారు. వరుసగా బహిష్కరించారని శ్రీ సింగ్ అభ్యర్థించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సహాయ్ కు జెయిలు శిక్ష విధించాలని అయన కోరారు.

ఈ తీర్మానాన్ని హక్కుల కమిటీకి నివేదించడానికి విజ్ఞప్తిచేశారు. 15 రోజులలోపల ఈ విచారణను ఎగిలించి, నివేదిక అందజేయవలసివుంటుంది.

బెంగుళూరు, జనవరి 22 — ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌కు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. నిజలింగప్ప హాజరవుతారు. బెంగుళూరునుంచి అయన జనవరి 24 వ తేదీన బయలుదేరుతారు.

మంజులావారి
నిలువు దోపిడీ
24 తెల్లవారుఝామున
(అనగా 25 గురువారం) ఉదయం
గం॥ 4-56 లకే విశాలాంధ్ర అంతటా
మ అభిమాన థియేటర్లలో
టిక్కెట్లు అమ్మబడును.
ఉదయం ఆటతోనే
చిత్రం
ప్రారంభించబడును.
JOTHEE

1968 జనవరి 24 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ నవమి
నవమి: ఉ॥ 9.20 ఏకాదశి: సా॥ 8 42
వర్జ్యం: రా॥ 10.28 నుంచి 11 56 వరకు
దుర్ముహూర్తం: రా॥ 10 21 నుంచి 11.50 వరకు

1968 జనవరి 25 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య బహుళ దశమి
దశమి: ఉ॥ 8.58 ఏకాదశి: రా॥ 4.40
అమృతాదిక: సా॥ 5.05
వర్జ్యం: రా॥ 10 21 నుంచి 11.50 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

భాషాందోళన

మైసూరు విద్యార్థులు చాలా మంచివారని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అభిప్రాయం. దీన్ని ఎవ్వరు కాదనడం లేదు. మైసూరు విద్యార్థులే కాదు; అన్ని రాష్ట్రాల విద్యార్థులు మంచివారే.

కాని, శ్రీ నిజలింగప్ప పైదానితోపాటు మొన్న వెలిబుచ్చిన మరొక అభిప్రాయాన్ని మేము నమ్మలేకపోతున్నాము. మైసూరు విద్యార్థులలో నిజంగా హిందీ వ్యతిరేకత లేదని, బయటివారెవరో రాష్ట్రంలో ప్రవేశించి వారిని రెచ్చగొడుతున్నారని ఆయన అరోపించారు. బయటివారెవరో అంటే తమ ఉద్దేశంలో మద్రాసు, పరిసర ప్రాంతాలనుంచి వచ్చిన వారని కూడా ఆయన వివరించారు.

ఈ విధంగా శ్రీ నిజలింగప్ప ఎందుకు భావించవలసివచ్చిందో మాకు అర్థం కావడం లేదు. హిందీ వ్యతిరేకత మొట్టమొదటగా మద్రాసులోనే ప్రారంభమైవుండవచ్చు. ఆ వ్యతిరేకత తీవ్రరూపం దాల్చడం, పెద్ద ఎత్తున ఆందోళన జరిగడంకూడా మద్రాసులోనే ప్రారంభమై వుండవచ్చు.

అంతమాత్రాన ఇతర దక్షిణ రాష్ట్రాలలో, ఆ మాటకు వస్తే బెంగాల్ వంటి నాన్-హిందీ రాష్ట్రాలలో హిందీ వ్యతిరేకత లేదని అర్థం చేసుకోరాదు. హిందీని ఏకైక అధికార భాషగా నిర్ణయించడం పట్టగాని, నాన్-హిందీ ప్రజలకంటె హిందీ ప్రజలకు అధిక ప్రయోజనాలను పటం ద్వారా చేకూర్చడంపట్లగాని ఈ అన్ని రాష్ట్రాలలోను వ్యతిరేకత వున్నది. ఈ వ్యతిరేకత మద్రాసులో కంటె కొంత ఆలస్యంగా వ్యక్తమై వుండవచ్చు. కాని, మద్రాసువారి ప్రోత్సాహమే ఇందుకు కారణమని చెప్పడానికి వీలులేదు.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ నాన్-హిందీ ప్రజల కిచ్చిన హామీలను చట్టబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిలు పట్ల మొదటలో అంత పెద్ద వ్యతిరేకత కానరాలేదు. కాని, దానికి కొన్ని సవరణలు జరిగిన తర్వాత బిలుకు జోడించి ఒక తీర్మానం ప్రవేశ పెట్టిన తర్వాత, దానివల్ల తమకు అన్యాయం జరగక తప్పదన్న ఆందోళన సహజంగానే దక్షిణ భారతీయులలో కలిగింది. ముఖ్యంగా విద్యార్థులకు అది ఆగ్రహకారణమైంది. ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల ప్రస్తుతం విద్యార్థుల సమ్మెలు, ప్రదర్శనలు జరుపుతున్నారు. మైసూరు రాష్ట్రంలో కూడా ఇంతే జరుగుతున్నది. వారి హిందీ వ్యతిరేకోద్యమం దౌర్జన్యరూపం కూడా దాల్చుకున్నది. రైళ్లు అపివెయడం, రాళ్లు రువ్వడం యథావిధిగా జరిగిపోతున్నది. బెంగుళూరులో పోలీసుల కాల్పుల వరకు పరిస్థితి వెళ్లింది.

వారి ఉద్యమాశయంలో ఔచిత్యం లేదని మా అభిప్రాయం కాదు. కేంద్ర ప్రభుత్వం అనుసరించదలచిన భాషా విధానం వల్ల నాన్-హిందీ ప్రజలపై ఆదినపు భారం పడకతప్పదు. వారికి అన్యాయం జరగకతప్పదు. ఇది నిజమే కాని, అటి అన్యాయాన్ని తొలగించడానికి దౌర్జన్యోద్యమం మార్గం కాగలదా? ఇది ప్రత్యేకించి మా అభిప్రాయంగానే భావించనక్కర లేదు ఒకప్పుడు పొట్టి రాములు వల్ల తీవ్ర వైఖరిని అవలంబించిన డి. ఎం. కె. పార్టీ నాయకుడు, ప్రస్తుతం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వపు అధికార భాషా తీర్మానంవల్ల నాన్-హిందీ ప్రజలకు అన్యాయం జరిగే మాట నిజమని, అయితే, విద్యార్థులు దౌర్జన్యోద్యమం సాగించడం అనుచితమని ఆయన మందలించారు. భాషా విషయంలో న్యాయం జరిగేటట్టు చూడడానికి తాము యత్నిస్తామని, దాన్ని తమకు విడిచిపెట్టవలసిందిగా ఆయన తమ రాష్ట్ర విద్యార్థులకు హితబోధ చేశారు. దీన్నిబట్టి శ్రీ అన్నాదురై హిందీ అభిమాని అని ఎవరైనా అర్థం చేసుకుంటే పొరబాటు కాదా?

శ్రీ అన్నాదురై మాత్రమే కాదు. ఇతర దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇదే విధంగా అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ఈ సమస్యపై మేమొక సంపాదకీయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి భాషాందోళనలపై మౌనం వహించడాన్ని ప్రస్తావించాము. ఇప్పుడాయన తమ మౌనాన్ని విడిచిపెట్టడం హర్షించదగింది. మొన్న రాజమండ్రిలో మాట్లాడుతూ ఆయన భాషా సమస్యపై తాను ఢిల్లీలో దర్బారు జరిపి నాన్-హిందీ వారికి న్యాయం కలిగేటు చేయగలనని తెలిపారు. కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఇంగ్లీషునే అనుసంధానభాషగా కొనసాగించాలని, అదే కేరళ ప్రభుత్వ వైఖరి అని ఖండితంగా చెప్పారు. మైసూరు ముఖ్యమంత్రి కూడా భాషా శాసనం సరిగా నేవున్నా భాషా తీర్మానం కొన్ని సందేహాలు కలిగిస్తున్నదని, వాటిని తొలగించడం అవసరమని చెప్పారు.

అందుచేత దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులందరు — వారిలో ఇద్దరు కాంగ్రెసేతరులు కాగా, మరి ఇద్దరు కాంగ్రెసువారే — భాషావిధానం మారాలని భావిస్తున్నారే స్పష్టమవుతున్నది. నాన్-హిందీ ప్రజలకు న్యాయం కలిగేటు చూసే బాధ్యత తమకు విడిచిపెట్ట వలసిందిగా వారు చెబుతున్నారు. వారి విజ్ఞప్తిని మన్నించడం, తమ ఆందోళనను విరమించడం విద్యార్థుల విధ్యుక్త ధర్మంకాదా?

ఇండియా, యుగోస్లావియా

యుగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో ఇండియా సందర్శించడం ఇది మొదటిసారికాదు; నాల్గవసారి.

ఇన్నిసార్లు ఒక మిత్రదేశాన్ని మరొక మిత్రదేశం అధినేత సందర్శించడం అరుదుగా జరిగే సంఘటనే. ప్రెసిడెంట్ టిటో కడచిన పదమూడేళ్లలో ఇండియాకు నాల్గుసార్లు వచ్చి పర్యటించడాన్ని బట్టే, ఆయనకు మనదేశం పట్లగల గాఢాభిమానాన్ని అర్థం చేసుకోవచ్చు.

ఇండియా, యుగోస్లావియాల మైత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కాలంలోనే దృఢపడింది. విధానాలలోనే కాక వ్యక్తిగతంగా కూడా నెహ్రూ, టిటోలు నన్నిహితులైనారు. మార్షల్ టిటో కమ్యూనిస్టు రాజ్యకూటం నుంచి విడివడి స్వతంత్ర మార్గాన్ని అనుసరించడంలో చూపిన ధైర్యసాహసాలు నెహ్రూ మెప్పుదలను పొందగా, నెహ్రూ ప్రపంచ శాంతికై చేసిన అవిరళకృషి, ఆయన అలీన విదేశాంగ విధానం టిటోకు అనుసరణీయాలైనాయి. ఆనాటి నుంచి పెంపొందుతూవచ్చిన అలీన దేశాలలో ఇండియా-యుగోస్లావియాలు అరబ్ రిపబ్లిక్‌తో పాటు ఇంచుమించుగా నాయకత్వం వహిస్తూవచ్చాయి.

అది ప్రపంచ రాజకీయాలకు సంబంధించినంత వరకు కాగా, ఉభయదేశాలకు సంబంధించిన విషయాలలో కూడా ఇండియా, యుగోస్లావియాల సాన్నిహిత్యం దిన దిన ప్రవర్ధమానమౌతున్నది. ఆర్థికంగా యుగోస్లావియా పెద్దగా అభివృద్ధి చెందినదికాదు మనవలెనే అది కూడా సత్వర పారిశ్రామికాభివృద్ధిని సాధించుకొనాలనే ఆతురతతో కృషి సాగిస్తున్నది. ఈ కృషిలో ఉభయ దేశాలు ఒకదానికొకటి సహాయపడుతున్నాయి. అనేక చిన్న, పెద్ద పరిశ్రమలలో యుగోస్లావియా ఇండియాకు ఓపిన మేరకు సహాయం చేస్తున్నది. ఉభయ దేశాల మధ్య వాణిజ్యం ఏటేటా వృద్ధిచెందుతున్నది. రాజకీయ వ్యవస్థలలో అవి విభిన్నమార్గా లనుసరిస్తున్నప్పటికి ఆ విభిన్నత పరస్పరార్థిక సహకారానికి అడ్డురావడం లేదు.

ప్రెసిడెంట్ టిటో ఇండియావట్ల తన అభిమానాన్ని వ్యక్తంచేయడానికి మరొకమారు రావడం ముదావహం. ఆయన రాకతో ఉభయ దేశాల సంబంధాలు ఇంకా పరస్పర ప్రయోజనకరంగా పెంపొంది గలవని అభిప్రాయపడ్డం.

తమిళ సదస్సులో కొన్ని అపశ్రుతులు

ఇటీవల జరిగిన తమిళ సదస్సుకు తమిళులను అభినందించినూనే ఆ సందర్భంలో జరిగిన కొన్ని విషయాలకు మనం విధారించక తప్పదు.

గత వైభవానికి, ప్రాచీనసంస్కృతుల ప్రశంసలను గురించి ఎవ్వరికీ బాధ వుండినక్కరలేదు.

అయితే, మన సహిష్ణుతను అపహాస్యతతో విరాపీంచుకోలేము. తపాలాబిళ్ళ ఆవిష్కరణను రద్దు చేయడం అపహాస్యత మాత్రమేకాదు. దాన్ని ఉపయోగించుకోదలచిన తమిళేతరులను అవమానించడమే కాగలదు. ఆ స్టాంపుపై 'భారత్' అనే పేరు వాగరిలో వుంది. తామ మన్నీయులు. క్రిస్టియన్ల పట్ల సహనం ప్రదర్శించామని తమిళులు చెప్పే ప్రయోజనం లేదు. వారు బలప్రయోగంతో తమిళనాడులో ప్రవేశించారు. వారిపట్ల సహనం వహించక చేసేదేమున్నది?

బ్రిటిష్‌వారి హయాములో ఇంగ్లీషు భాష మనపై బలవంతాన రుద్దబడింది. అది ఇప్పటికీ తమిళ భాష, తమిళసంస్కృతుల అభివృద్ధికి అంతరాయంగా వుండనేవుంది. తమిళ భాషాభివృద్ధికి, ఆ మాటకు వస్తే భారతీయ భాష లన్నింటి అభివృద్ధికి హిందీ కాక, ఇంగ్లీషే అవరోధంగా వుంది.

ఇలాంటి దృక్పథాలవల్ల భారతీయుల మనస్సు ఎంత నొచ్చుకుంటుందో ఆ సదస్సు నిర్వాహకులు గుర్తించి వుండరు.

పోతే, ఈ సందర్భంలో ఆందోళన కరమైనట్టి తమిళ భాషను అనిసంధాన భాషగా చేయాలన్న సూచన దాన్ని ఒక "తోక"గా అనుసంధానపర్చు గాని హిందీ "సామాన్య భాషా"కి తమిళ సామాన్య భాషం (వ్యావహారికం) కాజాలదు. ఇలాంటి విషయాలను ఉన్నత స్థానాలలో వున్నవారు ఎలా కరక్కయం చేస్తారో అర్థం కాదు. ఉన్నత స్థానాలలో వున్నవారే ఈ విధంగా అలోచిస్తూవుంటే, యువకులు రేపు ఒక పైశాచికాన్ని తయారుచేసి రిపబ్లికనో, పొరుగు దేశంపైనో దాడిచేస్తే ఎవ్వరు బాధ్యులు!

ఈ రకమైన శక్తులు రాజకీయ రంగంలో పని చేస్తున్నా, మత రంగంలో పనిచేస్తున్నా, సాంఘిక

శ్రీ
ఆర్. ఆర్. దివాకర్
(బీహార్ మాజీ గవర్నర్)

ఆర్థిక రంగంలో పనిచేస్తున్నా అవి దేశానికి ఎంతో ప్రమాదకరం.

వైవిధ్యంలో ఏకత్వం

భారతీయ సంస్కృతిలో వైవిధ్యం వున్నప్పటికీ, దానిలో ఏకత్వం వుంది దీని పూర్వం మనదేశంపై దాడిచేసిన ఎడిపోయులు భావిస్తూవచ్చారు. వైవిధ్యమే భారతీయ సంస్కృతిలోని విశిష్టత అని పరిశీలకులు అభిప్రాయపడుతూవచ్చారు కూడా అయితే, భాషారాష్ట్రాల నిర్మాణం తర్వాత భారతీయ సంస్కృతిలోని ఈ వైవిధ్యానికి విఘాతం ఏర్పడింది. మనం తగ్గవలసి వచ్చింది తీసుకొనకపోతే, ఇండియా ఇండియాగా వుండదు. యూరప్ అవుతుంది. అన్నట్టు దేశంలోని వివిధ రాష్ట్రాలు సార్వభౌమత్వం గల విదేశీయ శక్తులకు అడ్డంగా మారగలవు. వియత్నామ్, కొరియా జరిగింది ఇక్కడ జరగవచ్చు. ఈ విచ్ఛిన్నకరశక్తులకు ఇప్పటికే విదేశసహాయం వుండవచ్చు. ఇండోనేషియా అల్లోలం వ్యాప్తిచెందడానికి ఈ విచ్ఛిన్నకరశక్తులు విదేశాలకు ఆహ్వానం కావచ్చు కూడా.

సంకుచిత తత్వం

ఇండియాకు సమగ్ర సంస్కృతి వున్నప్పటికీ, ఈ సంస్కృతిని తమ సొంత దోంతిలో వ్యక్తం చేసున్న ప్రాంతాలు, భాషలు వున్నాయి. ఈ వ్యక్తీకరణలను ప్రత్యేకసంస్కృతులుగా కొందరు సంకుచిత తత్వవాదులు ప్రచారంచేయుచున్నారు. ఉత్తరప్రదేశ్ మొత్తం మానవాళి ఏకమౌతుందంగా ఈ రకమైన పోకడలు దీర్ఘకాలికకాక, ఎక్కడ తమనికే దారితీయగలవు ఈ ప్రయత్నం చారిత్రాత్మకంగా కూడా సరైనదికాదు. భారతీయ సంస్కృతికి బహుముఖ రూపాలను అర్థం చేసుకున్నా ఈ ప్రయత్నాలు సరైనవికావని అవగాహన కాగలదు ఎవరికి వారు తమ సంస్కృతి మహోన్నతమైనదని భావిస్తూ, తమ ప్రాచీన కీర్తి ప్రతిష్ఠలను సంస్థాపించుకొనడం ప్రారంభించిన, మనం శతాబ్దాల క్రిందటి మన సంస్కృతిలో సాధించిన సమైక్యం వమ్ముకాగలదు.

ఈ విషయాలన్నింటిపై మనంతీవ్రంగా ఆలోచించి వలసిన సమయం ఆసన్నమైనదని నేను భావిస్తున్నాను. లేకపోతే ఈ విచ్ఛిన్నకర పోకడలు మొత్తం దేశానికే విఘాతాన్ని సంఘటించగలవు.

స్నేహశీలి, శాంతి సైనికుడు మార్షల్ టిటో

యుగోస్లావియా పోరలిస్టు ఫెడరల్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ జోసిప్ బ్రాజ్ టిటో రాజకీయ యాత్రలు ఆయనను దాదాపు పాతికేళ్ళలో పలుమార్లు దేశాలకు తీసుకువెళ్ళాయి. కొన్ని దేశాలకైతే టిటో ఒకటికన్న ఎక్కువసార్లు వెళ్ళారు. ఆయా దేశాల నాయకులకు మధ్య ఏర్పడిన పరిచయం మైత్రికాగా, ఆయా దేశాల ప్రజల, యుగోస్లావ్ ప్రజల మధ్య మైత్రి ఏర్పరించింది.

మొదటి విదేశ యాత్ర

రాజకీయజ్ఞుడుగా టిటో మొదటి విదేశ యాత్ర ప్రపంచ ప్రసంగ సంగ్రామం ముమ్మరంగా జరుగుతుండగా జరిగింది జాతీయ విముక్తి సేనల అధినేతగా మార్షల్ టిటో అవుసు ఇటలీకి వెళ్ళి బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌ను కలుసుకున్నారు. అక్కడి నుంచి మాస్కోకు స్థానిక పర్యటనకై వెళ్ళారు.

1945 లో యుగోస్లావియా ఫెడరల్ ప్రజా రిపబ్లిక్ ఏర్పడినపుడు టిటో ప్రధాన మంత్రి అయ్యారు. అప్పటి నుంచి ఆయన యాత్రలు యుగోస్లావియా ఇతర దేశాల మధ్య మైత్రిని పెంపొందించడానికి దోహదం చేశాయి. యుగోస్లావియా వలనే, యుగోస్లావియా చుట్టు ఎక్కువ దేశాలు కూడా యుద్ధాలవలన దెబ్బతిని వున్నాయి. వాటితో స్నేహసంబంధాలను నెలకొల్పడం యుగోస్లావియా ప్రథమ కర్తవ్యమయింది.

1953 లో రిపబ్లిక్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యాక టిటో మొదటి పాతికేళ్ళ ఒక పక్షపు దేశాలకు, రెండవ పనిందయుద్ధంలో తమకు సాయపడిన, గ్రీకు సుకు వెళ్ళారు. ఈ యాత్ర వలన యుగోస్లావియా యుద్ధ కాలంలో పంపాదించిన కీర్తి ధృవపడింది. యుద్ధం కాలంలో వలెనే శాంతి సమయంలోను యుగోస్లావియాకు నాయకత్వం వహించిన టిటో కీర్తి ఇనుమడించింది.

ఈ కాలంలోనే యుగోస్లావియా మూడవ ప్రపంచం" అని పిలువబడే అలీన రాజ్యాలతో ఇకోదికంగా స్నేహసంబంధాలను ఏర్పరచుకోగాంది. భారతదేశం ఎన్నో ఇతర దా ఫిక, ఆసియారాజ్యాలు సుదీర్ఘ దాస్యం నుంచి విముక్తిపొంది స్వేచ్ఛను పొందాయి. ఈ కాలంలోనే ఈ రాజ్యాలన్నింటికి యుగోస్లావియా మిత్రదేశంగా నిలిచింది. క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నిటికి ను మైత్రి యుగోస్లావియా లక్ష్యం.

ప్రచ్ఛన్నయుద్ధ సమయంలో శాంతి యాత్రలు

అది ప్రచ్ఛన్న యుద్ధకాలం. ప్రపంచాన్ని ప్రపంచాలమధ్య ఎత్తైన గోడలు లేదాయి. ఆ వాతావరణంలో, అప్పుడుప్పుడే స్వేచ్ఛపొందిన చిన్నచిన్న రాజ్యాలు తమ జాతీయలక్ష్యాలసిద్ధికి ఎడుమ చూడ లేక పోయాయి. అప్పుడు టిటో శాంతి స్నేహ శక్తి నాలతో ఆసియా, ఆఫ్రికా దేశాలను సందర్శించారు. ఎవరో నాయకులను కలుసుకున్నారు. ఇతియోపియా, గిని, ఘనా, భారతదేశం ఇండోనేషియా, బర్మా, అరబ్ దేశాలు వెళ్ళారు. ఆ నాయకులతో ఆయన ఏర్పరచుకున్న స్నేహం ఆ దేశ ప్రజలతో యుగోస్లావ్ ప్రజల మైత్రిగా రూపొందింది వకస్వర

అనగాహనతో, ఇతో దీక సహకారంతో "అలీనసిద్ధాంతం" రూపొందింది. "మూడవ ప్రపంచ" రాజ్యాలకు ఆ సిద్ధాంతం కవచం రక్షణ అయింది. బ్రిగ్రేడ్ ఈ రాజ్యాలకు శాంతి సభను జరిపాయి.

అంతర్జాతీయ రాజకీయవేత్త

అతికాంపూర్వకమైన రాజకీయవేత్తగా వాదతి నిర్వహించడం మొదలైన టిటోకి టిటో వయసు యాభై సంవత్సరాలు. అప్పటికే ఆయన రాజకీయవాదిగా, విప్లవకారుడుగా ఎంతో అనుభవం సంపాదించాడు. యూరపులో చాలా ప్రాంతాలను పర్యటించి వున్నాడు. జైలు నుంచి విముక్తి చెందడానికి చేసిన యుద్ధంలో సైనికుడుగా ఆయన అనుభవం ఇంకా విస్తరించింది.

ఈ కారణాలవల్లనే ఆయన సంభాషణ చాతుర్యంతల గొప్ప రాజకీయవేత్త కాగలిగాడు. ఒక సమావేశ విరామ రాజకీయవేత్త అందుకనే "టిటోతో మాట్లాడగలవాడు చాలా అదృష్టం, ఆయన రాజకీయవాది. రాజకీయవేత్త, రాజకీయ సిద్ధాంతి, అరిక శాస్త్రవేత్త పైన నికరు, విశేషించి మానవతావాది. ఎవ్వరూ కూడా ఆయనకు మిత్రుడు కాకుండా వుండలేరు" అని వర్ణించారు.

వ్యక్తిగతంగా టిటో స్నేహశీలి, అటు పెద్ద పెద్ద నాయకులతో నైనా, ఇటు సామాన్య ప్రజలతోనైనా ఆయనకు ఇదే కలిసిపోగలడు. ఆయనలోని ఈ సౌజన్యాన్ని, స్నేహాన్ని ఆయనను వంకరించిన పత్రికా రచయిత లందరు గుర్తించారు.

ఈ సంవత్సరం జనవరిలో ప్రెసిడెంట్ టిటో తిరిగి ఆసియా, ఆఫ్రికా దేశాలు యాత్ర పూనుకున్నారు. ఇథియోపియా, ఇండియాలు ఆయన పాత మిత్రులు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ కంబోడియాలు క్రొత్త దేశాలు కాని ఆ దేశాల నాయకులు టిటోను యుగోస్లావియాలో కలుసుకున్నారు. వారి ఆశయాలను, లక్ష్యాలను పరిగణనలోకి టిటో, ఈ యాత్రలలో ఆయన జరిపే సంభాషణల ద్వారా స్నేహసహకారాలు వర్ధిల్లుతాయి ప్రపంచంలో ఎన్నోదోల్లు శాంతికి ముప్పు వాటిల్లుతున్న ఈ సమయంలో యుగోస్లావియా, ఇతర రాజ్యాలు శాంతి ప్రయత్నాలలో ఒక అంతర్భాగంగా వుంటాయి.

ఒక విలేకరి

నెల్లూరులో తీవ్ర స్థాయిని హిందీ వ్యతిరేక ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నెల్లూరు, జనవరి 23—

హిందీ వ్యతిరేక ఆందోళన నిన్నటి నుంచి హైస్కూల్ విద్యార్థులు కూడా పాల్గొనడంతో, ఇక్కడ తీవ్రస్థాయి నందుకొన్నది.

నెల్లూరు పట్టణంలోను, ఇతరప్రాంతాలలోను గత 17 వ తేదీనుంచి విద్యార్థులు తరగతులకు హాజరుకావడంలేదు.

నెల్లూరు పట్టణంలోని అన్ని హైస్కూల్ విద్యార్థులు సోమవారంనుంచి తరగతులకు గైర్హాజరవుతున్నారు.

ఇంతవరకు పట్టణంలో ఆందోళన శాంతియుతంగానే కొనసాగుతున్నది. ఎట్టి సంఘటనలు జరిగినట్టు వార్తలు లేవు.

అన్ని కాలేజీలకు, స్కూళ్ళకు, సాంకేతిక విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు గతరాత్రి ఇక్కడ సమావేశాలు తమ ఆందోళనను విరివిధంగా కొనసాగించాలని నిర్ణయించారు.

విద్యాసంస్థల మూసివేత

తత్ఫలితంగా స్థానిక వి. ఆర్. కాలేజి, వి. ఎ. ఆర్. సి. హయ్యర్ సెకండరీ స్కూల్‌ను నేటినుంచి నిరవధికంగా మూసివేశారు.

సంఘ వ్యతిరేకశక్తులు, కొన్ని రాజకీయపక్షాలు, విద్యార్థులు హింసాయుత పద్ధతులకు దిగేటట్టు ప్రయత్నాలు చేస్తున్నవని చెప్పబడుతున్నది.

నిషేధాజ్ఞల జారీ

ముందుగా అనుమతి లేకుండా ఏ విధమైన ఊరేగింపులు జరపరాదని పోలీసులు నిన్నటినుంచి నిషేధాజ్ఞలు జారీ చేశారు.

శుక్రవారం 30 వ సెక్షన్ కింద వి జనవరి 22 వ తేదీ వరకు ప్రత్యేకాజ్ఞలు జారీ చేశారు.

కొడవలూరులో అల్లర్లు

ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరంలో వున్న కొడవలూరు గ్రామంలో, హిందీ వ్యతిరేక ఆందోళన నిన్న హింసాయుత రూపం దరించింది.

కొడవలూరు కాలేజి విద్యార్థులు కొడవలూరు ప్రాంతంలోగల పౌర్ కాలనీ నివాసాలను ధ్వంసం చేసినట్టు, వెడుతున్న హోటళ్ళపైన పెద్దపెట్టున రాళ్ళు రువ్వినట్టు తెలుస్తున్నది.

వీరు దారిపొడ్డే ప్రయాణీకుల బస్సులను ఆపి దౌర్జన్య దర్యాప్తులకు పాల్పడినట్టు, ఈ సమాచారం అందగానే పోలీసు పెట్రోలింగ్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. వి. రామచంద్రరావు అక్కడకు వెళ్ళి దాదాపు 35 మంది విద్యార్థులను కస్టడీలోకి తీసుకొని వారి నుంచి పోలు వివరాలను తీసుకొని వదిలివేసినట్టు కూడా తెలుస్తున్నది.

భీమవరంలో విద్యార్థుల సమ్మె

భీమవరం, జనవరి 23— స్థానిక ఎల్. ఎన్. ఆర్. కాలేజికి చెందిన విద్యార్థులు నిన్నటినుంచి సమ్మె చేస్తున్నారు.

కాలేజి విద్యార్థినులు కూడా తరగతులకు హాజరు కాలేదు.

పెద్దకన్నలి

కాళహస్తి, జనవరి 23— పట్టణంలోనే కాక, గ్రామీణ ప్రాంతాలలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు పెద్దకన్నలి, తొండమనాడు, ఊర్పేడు, బుచ్చినాయుడు కండ్రిగ విద్యార్థులు స్థానికంగా ఏర్పడ్డ పాఠశాల విద్యార్థినులు హిందీవ్యతిరేక ఉద్యమం సందర్భంగా గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. విద్యార్థి సంఘాలు రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర విద్యామంత్రికి, రాష్ట్రముఖ్యమంత్రికి టెలిగ్రామలద్వారా తమ ఆందోళనను వ్యక్తీకరిస్తూ హిందీని బలవంతంగా రుమురుఅంటకట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

చీరాల

చీరాల జనవరి 23— హిందీ వ్యతిరేక ఉద్యమం తిరిగి నిన్న ఇక్కడ ప్రారంభమైనది. స్కూళ్ళు, కాలేజి మామూలుగా తెరిచారు. విద్యార్థులు వీధులలో హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ స్థానిక బజారు వద్ద చేరి విద్యార్థినులను కూడా బయటకు రావలసిందిగా ప్రచారాల ద్వారా కోరారు. ప్రిన్సిపాల్ ఈ సంగతిని విద్యార్థినులకు తెలియచేస్తామని, విద్యార్థులను వెళ్ళిపోవలసిందిగా కోరారు. ఇందుకు కొందరు విద్యార్థులు వెళ్ళిపోదామని మరికొందరు విద్యార్థినులు బయటకు వచ్చేంత వరకు ఉండవలసిందని వారిలో వారు వాదిస్తున్న సమయంలో పోలీసు వారి సహా మేరకు తరువాత విద్యార్థులు అందరు వెళ్ళిపోయారు. విద్యార్థినులు మాత్రం ఈ ఉద్యమంలో మొదటినుంచి పాల్గొనడంలేదు.

వాయిదా తరగతుల విద్యార్థులుకూడా సమ్మెలో పాల్గొన్నారు.

భాషా సమస్యపై ప్రభుత్వం వైఖరికి విరుద్ధంగా వీరు ఈ సమ్మె చేస్తున్నారు.

కాలేజి విద్యార్థినులు కూడా తరగతులకు హాజరు కాలేదు.

మారిషస్‌కు బ్రిటిష్ సేనల తరలింపు

సింగపూర్, జనవరి 23— మారిషస్ దీవులలో అల్లర్ల దృష్ట్యా, గవర్నర్ సర్ డాన్ షారెడ్ న్యాయస్థాన పురస్కరించుకొని నేటి ఉదయం సింగపూర్ నుంచి బ్రిటిష్ సేనలను విమానాలలో అక్కడకు తరలిస్తున్నారు.

ఈ తరలింపు సాధిక కాలమానం ప్రకారం నేటి ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైనది.

గత అక్టోబర్‌నుంచి ఇక్కడ వుంటున్న రాయల్ మైరీన్ దళం 48 వ కమాండో సేనకు చెందిన హెలికాప్టర్లు సి-130 విమానంలో ఈ సైనికులను తరలిస్తున్నారు.

అమెరికా అణ్వస్త్రవాహక విమాన ప్రమాదం

వాషింగ్టన్, జనవరి 23— అణ్వస్త్రాలను తీసుకొని వెడుతున్న అమెరికన్ బి-52 విమానం గ్రీన్‌లాండ్‌లో కూలిపోయినట్టు తన ఇక్కడ అధికారవర్గాలవారు తెలియజేశారు.

ఈ విమానం మంటలతో కూరుకొని పోయినట్టు తెలుస్తున్నది.

ఈ విమానంలోని నాలుగు జెట్ ప్రమాదం లేని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విమాన సిబ్బందిలోని ఏడుగురిలో అయిదుగురు మంచికంగా వున్న జ్ఞ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసు వారికి విరాళాలు

ఎం.పి.లకు, ఎం.ఎల్.ఎ.లకు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 23— కాంగ్రెసు పక్ష ఎదుర్కొంటున్న ఆర్థిక చిక్కులను అధిగమించడానికి ఒక నెల జీతంకాని, అంత మొత్తంకాని ఇవ్వవలసిందిగా మంత్రులతో సహా రాష్ట్రశాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర శాసన సభలలో 2145 మంది పార్లమెంటు ఉభయ సభలలో 4.4 మంది, కాంగ్రెసు సభ్యులు వున్నారు.

ఈ సభ్యులకు శ్రీ వాడిక్ అలీ ఒకలేఖ వ్రాస్తూ పార్టీ పునర్వ్యవస్థీకరణకు కాంగ్రెసు అధ్యక్షుడు త్వరలో ఒక కమిటీని నియమించ గలరని తెలియ జేశారు.

మామూలు కార్యక్రమాలను కొనసాగించడానికి, క్రొత్త కార్యక్రమాలను చేపట్టడానికి ఎ.ఐ.సి.సి.కి నిధులు అవసరమని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.

ఈ విజ్ఞప్తిని పురస్కరించుకొని కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి పి. అరుణ, గుహ అమె నెల జీతం 2,500 రూపాయలను చెక్కు పంపారు.

కలకత్తాలో పోలీసు వర్గాల సంఘర్షణ

ఏడుగురికి గాయాలు

కలకత్తా, జనవరి 23— నిన్నరాత్రి ఇక్కడ సాయుధ పోలీసులకు, నిరాయుధ విద్యార్థులకు మధ్య జరిగిన ఏ ఘర్షణలో ఏడుగురు కానిస్టేబుల్స్, ఒక పోలీసు అధికారి గాయపడ్డారు.

థ్రైమండ్ హార్బర్ రోడ్డుపైన వున్న పోలీసు బ్యారక్ ఎదుట ఈ సంఘర్షణ నిన్న రాత్రి 9 గంటలకు ప్రారంభమై రెండు గంటలపాటు కొనసాగింది. రైఫిల్ బట్స్ లాఠీలు వినియోగించ బడ్డాయి.

పీయర్ పోలీసు అధికారి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

రాజస్థాన్ ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ఓటమి

జైపూర్, జనవరి 23— రాజస్థాన్ ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని నేడు అసెంబ్లీ తిరస్కరించింది. ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 62 వోట్లురాగా, ప్రతికూలంగా 86 వోట్లు వచ్చాయి.

ఒక ఇండిపెండెంటు సభ్యుడు మాత్రం ఏ పక్షానికి వోటు చేయలేదు.

ప్రతిపక్షం వాకౌట్

రాజస్థాన్ ప్రజాసమితి నేడు మొత్తం ప్రతిపక్షం వాకౌట్ చేసింది.

గ్రామీణ ప్రాంతాలలో వున్న మొత్తం పాడుపు ఉద్యమాలకి "సాక్షర్ పద్ధతి"లో రాజకీయం నడుపుచేసినందుకు ప్రతిపక్షం తన నిరసనను వ్యక్తంచేసింది.

బాంబుల్లు

హైదరాబాద్, జనవరి 23— నిన్న స్థానిక న్యూ. ఆర్. కాలేజి హయ్యర్ సెకండరీ లేదనీ ఆర్మీ హైస్కూలు విద్య

సోవియెట్ ప్రధాని కొసిగిన్ 25న న్యూఢిల్లీ రాక

హరిద్వార్, జైపూర్‌లను కూడా సందర్శించే సూచన

న్యూఢిల్లీ, జనవరి 22 — సోవియెట్ ప్రధాని కొసిగిన్ 25 వతేదీ మధ్యాహ్నం ఇటలీగంటకు పాలం విమానాశ్రయంలో దిగుతారు. మన దేశంలో ఆయన అయిదు రోజులుండబోతారు.

రాజధానిలో కార్యక్రమాలలో పాల్గొన డమే గాకుండా, హరిద్వార్ వెళ్ళి రవ్యవ్ సహకారంతో నెలకొల్పబడిన మొట్టమొదటి అణుశక్తి ఫ్యాక్టరీని, హెవీ ఎలక్ట్రికల్స్ ఫ్యాక్టరీని కూడా ప్రధాని కొసిగిన్ సందర్శించనున్నారు. జైపూర్ కూడా ఆయన సందర్శించ గలరని తెలుస్తున్నది.

శ్రీ కొసిగిన్ వెంటవచ్చే బృందంలో 30 మంది సభ్యులు వస్తారు.

ఢిల్లీలో రాజఘాట్, నెహ్రూ మ్యూజియం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రవ్యవ్ నడిపించిన ప్రధానులు పాల్గొని సందర్శిస్తారు. శుక్రవారంనాడు జరిగే రిపబ్లిక్ దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరౌతారు.

ఇండియానుంచి నిత్యావసర వస్తువులు

అధికంగా కొనడానికి సోవియెట్ యూనియన్ సమ్మతి

న్యూఢిల్లీ, జనవరి 22— భారతదేశం నుంచి నిత్యావసర వస్తువులను అధికంగా కొనడానికి సోవియెట్ యూనియన్ మనం ఇత్యాన్ని వ్యక్తం చేసింది.

1968 వ సంవత్సరం వాణిజ్యఒప్పందాన్ని పర్యింపజేయడానికి వచ్చిన సోవియెట్ ప్రతినిధి వర్గం భారత ఆధ్యక్షతనను అంగీకరించింది.

త్వరలో మన దేశానికి సోవియెట్ యూనియన్ మంచి నాణ్యత ప్రతినిధి వర్గాలు వస్తాయి. ఈ ప్రతినిధి వర్గాలు సోవియెట్ యూనియన్ భారతదేశంనుంచి కొనవలసినవస్తువుల సమగ్రాలను, సోవియెట్ కొనుగోలుదారుల అభిరుచులను తెలుపుతాయి.

దుర్భిక్ష ప్రాంతాల సహాయానికి కృషి

మారటోరియం ప్రకటించాలని ప్రభుత్వానికి శ్రీ రంగా సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 22— దుర్భిక్షానికి లోనైన శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు జిల్లాలకు, కృష్ణాజిల్లా మాజీవిడు జిల్లాకాకు చెందిన కొన్ని ప్రాంతాలలో ఖరీఫ్ గ్రస్తులైన రైతులు తేయకునేందుకు అనువుగా ప్రభుత్వం "మారటోరియం" ను ప్రకటించాలని అఖిల భారత స్వతంత్ర పార్టీ వైస్ చైర్మన్ శ్రీ ఎన్. జి. రంగా నేడు ఇక్కడ తెలిపారు.

కరువు నివారణ చర్యలను గైకొనడంలో ప్రభుత్వం తగు శ్రద్ధ వహించడంలేదని, ఇప్పటికైనా రైతుల ఇక్కట్లను గుర్తించి భారీ ఉద్యోగాల్ద్వారా ఆహార ధాన్యాలను నిల్వయించాలని, వ్యవసాయం కొనసాగించడానికి చేయవలసి, సూచనలలో పూడికలు తీయించాలని, ధాన్య సేకరణ పెంచవలసియున్నదని అయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం అంతర్జాతీయ సహాయ సంస్థల సర్దించి, ఆహార ఎగుమతులను మంజూరు చేసి ఆయా ప్రాంతాలను రామకృష్ణ మిషన్ వంటి ప్రజాహిత సంస్థల ద్వారా దుర్భిక్షానికి గురియైన జనానికి అందచేయాలని అయన అన్నారు.

నాగార్జునసాగర్ క్రెస్ట్ గేట్ విషయం ప్రస్తావించి హైదరాబాదులో జరిపిన ధర్నాలు వ్యర్థమయినవి. అఖిలభారత కాంగ్రెస్ సభలు నిర్వహించినా, గుంటూరు, మహారాష్ట్రాల సహకారం, పొందలేకపోవడం రాష్ట్ర దురదృష్టమని అన్నారు. ఇటీవల ప్రభుత్వంచే ఏర్పడిన బూయిల్ వ్యాధిని చదవ సమితి సంఘ సభ్యులు నాగార్జునసాగర్ సందర్శించి, క్రెస్ట్ గేట్ల నిర్మాణావశ్యకతపై తమ నివేదికను సమర్పించడానికి తెలియజేశారు.

నివుణులైన ఇంజనీర్లు, డాక్టర్ రిచెంచి మేరకు ఎత్తు ప్రస్తావించి, ఇప్పుడు ఎత్తు తగ్గించడం ఎక్కువ ప్రమాదకరమని, వాటికి ఎర్పడినట్లు ఆయాచేసే కార్యక్రమంలో వారిని విధ్వంసం చేయవలసి, తరువాత ఎరిగినట్లు ఎక్కడ జరిగినప్పుడు ఆ ఎత్తులను బలపరచవచ్చునని అనుకుంటున్నారు. గతిపోయిన హాయిలలో మాత్రం ఇదేవిధంగా అనుసరించవలసిన శ్రీ రంగా తెలిపారు.

భాషా సమస్య విషయమై ప్రస్తావించి ఆంధ్రుల ఉద్యోగులు తమ అసంతృప్తిని వెల్లడిస్తున్నారని అయిన ఉద్యోగులు అధికంగా వారున్నారని, ఇతర సమస్యలకు తరువాత వాటిని పర్యవసానాలు అయిన పక్షపాతి చేశారు.

హిందీనుకు ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రాధాన్యం అసంతృప్తి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ [illegible] విద్యార్థులు [illegible] రంగా [illegible] ఇక్కడ జరిగిన ఎత్తికా సంఘటన సమావేశంలో తెలియచేశారు.

"నాయకుని ఎన్నుకునే అధికారం సమన్వయ సంఘానికి లేదు"

— యు. పి. ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, జనవరి 23 —

త్రిపురసానంలో కొత్త నాయకుని ఎన్నుకొనాలన్న సంయుక్త విధాయక్ దళ్ సమన్వయ సంఘం నిర్ణయాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు సవాలు చేశారు అటి అధికారం సమన్వయ సంఘానికి లేదని ఆయన అన్నారు.

కొత్త నాయకుని ఎన్నుకొనే అధికారం సంయుక్త విధాయక్ దళ్ సర్వసభ్య సమావేశానికి మాత్రమే కలదని ఆయన అన్నారు.

అందువల్ల కొత్త నాయకుని ఎన్నుకొనే సమిత్తం సంయుక్త విధాయక్ దళ్ శాసన సభ్యులందరు ఫిబ్రవరి ఒకటవ తేదీనాటికి లక్నో చేరుకొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఫిబ్రవరి 1వ తేదీ సంయుక్త విధాయక్ దళ్ సర్వ సభ్య సమావేశాన్ని ఎప్పుడు చేయవలసిందిగా తాను ప్రధాన కార్యదర్శి శ్రీ ఉగ్రసేన్‌ను కోరానని, ఆయన అలా చేయకుండానే సగం నిడిచి వెళ్ళినందువల్ల తాను ఈ విజ్ఞప్తి చేయవలసి వచ్చిందని శ్రీ చరణ్ సింగ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సంయుక్త విధాయక్ దళ్ సభ్యులు, కొత్త నాయకుని ఎన్నుకొన్న వెంటనే తన రాజీనామాను గవర్నరుకు సమర్పించ గలనని కూడా శ్రీ చరణ్ సింగ్ ఎల్లడించారు.

భారతీయ క్రాంతిదళ్, రిపబ్లికన్ సభ్యుల వాకౌట్

లక్నో, జనవరి 23 — ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్‌ను నిందిస్తూ కొంతమంది సోషలిస్టు సభ్యులు వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా నిన్న సంయుక్త విధాయక్ దళ్ సమన్వయ సంఘం సమావేశంనుంచి భారతీయ క్రాంతిదళ్, రిపబ్లికన్ పార్టీ సభ్యులు వాకౌటు చేశారు.

నిన్న జరిగిన సమన్వయ సంఘం సమావేశంలో సంయుక్త సోషలిస్టు పార్టీ, భారతీయ క్రాంతిదళ్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఒక దశలో భారతీయ క్రాంతిదళ్ లెజిస్లేటర్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజబహదూర్ ద్వివేది, ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ రాజ్ నారాయణ ముఖ్యమంత్రి యుద్ధానికి సిద్ధమైనారు.

అనంతరం భారతీయ క్రాంతిదళ్ సభ్యులు ఇండిపెండెంట్లు, రిపబ్లికన్ సభ్యులు సమావేశం నుంచి వాకౌటు చేశారు.

ఇండిపెండెంట్ గ్రూప్ వాకౌటుకు నాయకత్వం వహించిన న్యాయశాఖ మంత్రి శ్రీ హరికిషన్ సింగ్ ఎత్తికలవాటితో మాట్లాడుతూ అటి వాకౌటుకాన్ని సహించ జాలమని చెప్పారు.

ఈ సభ్యుల వాకౌట్ తర్వాత కూడా సమావేశం కొనసాగింది.

ముందుగా భారతీయ క్రాంతిదళ్‌వారు, ఆ తర్వాత ఇండిపెండెంట్ గ్రూప్ సభ్యులు వాకౌటు చేశారు.

శ్రీ చరణ్ సింగ్, ఆయన పార్టీ సభ్యులు కాంగ్రెసును ఎరిగి అధికారంలోకి తీసుకొచ్చారనడానికి కుట్ర జరుగుతున్నారని రాజ్ నారాయణ్ ఆరోపించినప్పుడు అల్లరి చెలరేగింది.

ఈ విషయాన్ని గురించి ఢిల్లీలో ఇటీవల డాక్టర్ రామమనోహర్ లోహియాతో శ్రీ చరణ్ సింగ్ చర్చలు జరిపారనికూడా శ్రీ రాజ్ నారాయణ్ ఆరోపించినట్లు తెలుస్తున్నది.

దానిపై భారతీయ క్రాంతిదళ్ లెజిస్లేటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రాజ్‌బహదూర్ ద్వివేది లేచి సంయుక్త విధాయక్ దళ్‌ను విచ్ఛిన్నంచేస్తున్నది శ్రీ రాజ్ నారాయణ్ అని తిరిగి ఆరోపించారు.

ఈ విమర్శలో శ్రీ రాజ్ నారాయణ్ ఉద్రిక్తుడై, అసభ్యమైన భాష ఉపయోగించడం మాత్రమేకాకుండా, దేవతలను కూడా వేగరని తెలియచేస్తున్నది.

సభ్యులు వాకౌట్ చేసిన తర్వాత సమన్వయ సంఘం తన సమావేశాన్ని కొనసాగించింది. సంయుక్త విధాయక్ దళ్‌లోని వివిధ యూనిట్ల మధ్య సామరస్య వాతావరణ కృషిచేయాలని, కనిస కార్యక్రమాన్ని రూపొందించాలని శ్రీ చరణ్ సింగ్‌ను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ముఖ్యమంత్రి కృషిచేయవలసిన పక్షంలో, శ్రీ చరణ్ సింగ్ ముందు విధాయక్ దళ్ నాయకుడుగా ఎన్నికైన శ్రీ రామచంద్ర వికాల్‌ను నాయకుడిగా పరిగణించగలమని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్రోద్యోగుల నిరసన ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 23— వాలుగు లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు రేపు నిరసన దినం జరుపుతారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అందరూ రేపు నల్ల బ్యాడ్జీలు ధరించి అమలుకు హాజరౌతారు. ఆఫీసులలో భోజన విరామ సమయమందు ఉద్యోగులు ప్రదర్శన జరుపుతారు. రేపు నాయుంత్రం జంట నగరాలలోను జిల్లా, తాలూకా, సమితి కేంద్రాలలోను నామూహిక ప్రదర్శనలు జరుగుతాయి.

నేడు కొన్ని ఎత్తికలలో వచ్చిన తెలంగాణా ఎన్. జి. ఓ యూనియన్ నాయకులు ప్రకటనను చూచి మోసపోకూడదని, రాష్ట్రోద్యోగులకు సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ఎ. శ్యామసుందర్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ఎన్. జి. ఓ ల యూనియన్‌తో సహా రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులందరూ రేపు నిరసనను పాటించాలని, ఫిబ్రవరి అరవ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనాలని శ్రీ శ్యామసుందర్ విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరి 6 న సమ్మె: ఎన్.జి.ఓ.ల సంఘం సిటీ బ్రాంచి కార్యవర్గ నిర్ణయం

సంయుక్త కార్యాచరణ సంఘం ఆదేశం మేరకు ఫిబ్రవరి అరవ తేదీన జరిగే సమ్మెలో పాల్గొనాలని రాష్ట్ర ఎన్. జి. ఓ.ల సంఘం సిటీబ్రాంచి కార్యవర్గం నేడు విజ్ఞప్తి యించింది.

విస్తృత కార్యక్రమం ప్రకారం రేపు అన్ని ఆఫీసులకు చెందిన ప్రభుత్వోద్యోగులు నిరసన దినం జరుపుతారు.

సెక్రటేరియట్ హైకోర్టు, మునిసిపల్ కార్పొరేషన్ లాంటివి కూడా రేపు నిరసనలు, సభలు జరుగుతాయి. గత వుభిత్యం హెచ్చింపు సమయాన్ని ప్రభుత్వపు ఎకపక్ష వైఖరికి నిరసన తెలుపుతూ ఒక తీర్మానం, ఫిబ్రవరి అరవ తేదీన ఉద్యోగుల సమ్మెకు సంబంధించి మరొక తీర్మానం చేయడం జరుగుతుంది.

నగరంలో వి ఉద్యోగులందరూ రేపు నిరసన దినం పాటించాలని ఎన్. జి. ఓ.ల యూనియన్ సిటీ బ్రాంచి కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

వైద్య, ఆరోగ్య ఉద్యోగులచే సత్యాగ్రహం

రాష్ట్ర వైద్య ఆరోగ్య ఉద్యోగుల యూనియన్‌కు చెందిన 25 మంది వరంగల్లు నేటి నుంచి రెండు రోజులపాటు వైద్య ఆరోగ్య డైరెక్టర్ కార్యాలయం ఎదుట సత్యాగ్రహం చేస్తారు.

యూనియన్ సభ్యులవద్ద ఆ ఫీసర్ల విద్వేష వైఖరికి నిరసన సూచకంగా ఈ సత్యాగ్రహం చేస్తున్నారు.

ఆరోగ్య మంత్రి విమానం ఎదుట కూడా 27వ తేదీన వైద్య, ఆరోగ్య ఉద్యోగులు సత్యాగ్రహం చేస్తారు.

కేంద్రప్రభుత్వ ఆహారశాఖ ఉద్యోగులచే నిరసన ప్రదర్శన

కేంద్రప్రభుత్వ ఆహారశాఖ ఉద్యోగులు రేపు సాయంత్రం ఫుడ్ కార్పొరేషన్ రీజనల్ మేనేజరి ఆఫీసువద్ద సామూహిక ప్రదర్శన జరుపుతారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి ఈ సందర్భంగా జరిగేసభలో ప్రసంగిస్తారు.

మార్చి 29వ తేదీన ఒకరోజు సమ్మె చేయాలనికూడా ఉద్యోగులు నిర్ణయించారు.

తుంబా రాకెట్ కేంద్రం

అంతర్జాతీయ ప్రయోగాలకు అంకితం

న్యూఢిల్లీ, జనవరి 22— ఫిబ్రవరి రెండవ తేదీన తుంబాలో జరిగే ఒక ప్రత్యేక ఉత్సవంలో తుంబా రాకెట్ కేంద్రాన్ని అంతర్జాతీయ రాకెట్ ప్రయోగ కేంద్రంగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లాంఛనంగా అంకితం చేస్తారు. అణ్యరాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఆ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరౌతారు.

అంతర్జాతీయ రాకెట్ ప్రయోగ సౌకర్యాలకు తుంబా రాకెట్ కేంద్రాన్ని వినియోగించుకొనవలసిందిగా అణ్యరాష్ట్ర సమితి కొంత కాలం క్రితం ఇండియా కోరింది. ఇండియా సూచనను సమితి కూడా ఆమోదించింది.

తుంబా రాకెట్ కేంద్రం 1963 నవంబరు 21 వ తేదీన నెలకొల్పబడింది.

టిటో దంపతులు శాంతివన సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 23— యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో, ఆయన సతీమణి నేడు రాజఘాట్, శాంతివనం సందర్శించి మహాత్మా గాంధి జవహర్‌లాల్ నెహ్రూ సమాధులపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

శాంతివనం వద్ద టిటో దంపతులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్వాగతం చెప్పారు. సమాధి, అక్కడి నిర్మించబడుతున్న పార్కును గురించి వారికి ప్రధాని ఇందిరా గాంధి వివరించారు.

అతిథులైన ప్రెసిడెంట్ టిటో దంపతులు పార్కులో మొక్కలను నాటారు.

మొక్కలు నాటడానికి పెరుగుతున్న ఇండో-యుగోస్లావ్ మైత్రికి చిహ్నమని, ఇవి కాలక్రమంలో మహా వృక్షాలు కాగలవని తాను ఆశిస్తున్నానని ప్రెసిడెంట్ టిటో పేర్కొన్నారు.

టిటో దంపతుల గౌరవార్థం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాష్ట్రపతి భవనంలో విందు చేశారు.

తమంగళాపురం పంచాయితీ రైతులు మార్గ నిర్మాణ కార్యక్రమాన్ని శ్రేష్ఠతరం చేయనున్నట్లు రైల్వేల మంత్రి పూనాడా ప్రకటించారు.

దేశ సమైక్యతకు సంఘ సభ్య అవశ్యకత

విధ్వంసకాండకు దిగవలదని విద్యార్థులకు ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 22—

అధికార భాషల బిల్లు అందరినీ సంతృప్తిపరచలేకపోవచ్చునని, అయితే అంతకిన్నా ఆమోదయోగ్యమైన పరిష్కారంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు వివరించారు.

అధికార భాషల బిల్లువల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను తగ్గించడానికి గైకొనవలసిన చర్యల గురించి చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ప్రధాని చెప్పారు.

హైదరాబాద్‌నుంచి ఇక్కడికు "భారత్ దర్శన్" పర్యటన సమితం వచ్చిన యూనివర్సిటీ విద్యార్థుల ఎద్దేశించి ప్రధాని శ్రీమతి గాంధి పై విధంగా అన్నారు.

ఇటీవల పార్లమెంటు ఆమోదించిన అధికార భాషల బిల్లువల్ల దేశంలోని కొన్ని ప్రాంతాల ప్రజలు దురభిప్రాయానికి లోనవుతున్నారని, ప్రస్తుతం భారతీయ సమైక్యం చాలా ముఖ్యమని ప్రధాని ఉద్బోధించారు.

దేశ సమైక్యతకు భంగం వాటిల్లజేసే విధ్వంసక చర్యలకు దిగవలదని అమె విజ్ఞప్తి చేశారు. దేశ సమైక్యత పరిరక్షణ బాధ్యత ఎక్కువగా విద్యార్థులపై వున్నదని, విద్యార్థులు సద్వినియోగం కాండకు వాల్పడ కుండా సమైక్య దృక్పథంతో వ్యవహరించాలని ప్రధాని చెప్పారు.

ప్రజాతంత్రంగాను, రాగద్వేష రహితంగాను భాషా సమస్యను పరిశీలించాలని శ్రీమతి గాంధి హితవు చెప్పారు. దేశంలోని అన్ని ప్రాంతాలను సంఘటితం చేయడానికి ఒక సంధాన భాష అవసరమని ప్రధాని స్పష్టం చేశారు.

నాసర్ ప్రభుత్వంపై కుట్ర జరిపిన వారి విచారణ

కయిరోలో ప్రారంభం

కయిరో, జనవరి 22—ప్రెసిడెంట్ నాసర్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర పన్నినవారే ఆరోపణపై ఇద్దరు మాజీ మంత్రులతోసహా 54 మందికి నేడు విచారణకు పెట్టారు.

వీరిలో ఏడుగురికి మరణ దండనను విధించాలని ప్రభుత్వం కోరుకున్నది.

విచారణకు పెట్టిన వారిలో 36 మందికి మరణదండనను ఏడుగురికి యావజ్జీవ శిక్షను వేస్తారని తెలుస్తున్నది.

వీరంతా నవంబర్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి గత ఆగస్టులో కుట్రపన్నారట.

బోటు ప్రమాదంలో 40 మంది మృతి

వారణాసి, జనవరి 22— ఘాజీపూర్‌కు దక్షిణంగా నదిమధ్య దూరంలో గంగానదిలో నిన్న పడవ మునిగినందువల్ల దాదాపు 40 మంది మరణించి ఉంటారని తెలుస్తున్నది. ఈ ఎదవలో మొత్తం 60 మంది ప్రయాణీకులు ఉన్నారు. వారిలో అధిక సంఖ్యాకులు స్త్రీలు. బోటు సాగా పట్టి గ్రామంవుపట్టి వద్దకు చేరుతున్న సమయంలో ఈ దుర్ఘటన జరిగింది.

హిందీ వ్యతిరేకోద్యమం

రాష్ట్రంలో పెక్కుచోట్ల రైళ్ల అటకాయింపు

కర్నూలులో రాళ్లు రువ్విన ప్రదర్శకులను చెదరగొట్టడానికి బాష్పవాయు ప్రయోగం

మదనపల్లిలో ఉప ప్రధాని గడ్డిబొమ్మ దహనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 23—

హిందీ వ్యతిరేకాందోళన సందర్భంగా రాష్ట్రంలో నేడు పెక్కుచోట్ల విద్యార్థులు రైళ్ళను నిలిపివేసి రాళ్ళు రువ్వినట్లు వివిధ జిల్లాల నుంచి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నవి.

ప్రదర్శకులు రైల్వే అధికారి వస్త్రం కలిగిందినట్లు కూడా ఆ వార్తలు తెలుపుతున్నవి.

గుడివాడలో లెవెల్ క్రాసింగ్ వద్ద కొకినాడ - తాడేపల్లిగూడెం పాసెంజరును సుమారు 200 మంది విద్యార్థులు నేడు నిలిపివేశారు. 60 మంది విద్యార్థులు గొడవరి రైల్వేస్టేషన్‌లోకి ప్రవేశించి, రైలు మార్గంపై నీటి పీపాలను వేసి, ఒక గూడ్స్ రైలును ఆపివేశారు.

పూళ్ళ

నిన్న పూళ్ళ రైల్వే స్టేషన్ వద్ద పూరి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను, విజయవాడ - వార్ధా - పాసెంజరును విద్యార్థులు ఎలిపివేశారు.

కాకినాడలో పోలీస్ కంట్రోల్ వ్యాన్‌పై రాళ్ళు

హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నేడు కాకినాడలో ఒక పోలీసు కంట్రోల్ వ్యాన్‌పై రాళ్ళు రువ్వారు.

తిరువాలి ప్రదర్శకులు రైల్వే లెవెల్ క్రాసింగ్‌వద్ద ఒక గూడ్సు రైలును ఆపివేశారు. కాకినాడలో ఈ నెల 21వ తేదీ నుంచి జరిగినట్లు సభలపై విధించిన నిషేధాజ్ఞలు ఉల్లంఘించి ఊరేగింపు తీయడం జరిగింది.

రిపబ్లిక్ దినోత్సవంలో వాల్తేరుడివిజన్ యూనియన్ రాసిన్న ముద్రాను నాన్ స్కూలర్ విద్యార్థులు తమ సభ్యులను ఏ లేదు రక్షణ కావాలని కోరింది.

కర్నూలులో బాష్పవాయు ప్రయోగం

కర్నూలులో నిన్న రాళ్ళు రువ్వుతున్న విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

మదనపల్లిలో ఉప ప్రధాని గడ్డిబొమ్మ దహనం

చిత్తూరుజిల్లా మదనపల్లిలో విద్యార్థులు ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి గడ్డిగొమ్మను దహనం చేశారు.

కుప్పం

కుప్పంలో విద్యార్థులు నేడు బెంగుళూరు - మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేసి రాళ్ళు రువ్వారు. పోలీసు లాఠీలను, హిందీ బోర్డులను ప్రదర్శకులు పీకివేశారు.

తణుకు

పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నేడు వంద మంది విద్యార్థులు హోరాహోరీ దాడి చేశారు.

యు. పి. రాజకీయ పరిస్థితి

విధాయక్ దళ్‌కు కొత్త నాయకుని ఎన్నికసమస్య

ఫిబ్రవరి ఒకటవ తేదీన సమావేశానికి శ్రీ చరణ్ సింగ్ సూచన

లక్నో, జనవరి 22—

నాయకత్వం సమస్యను పరిశీలించడానికి ఫిబ్రవరి ఒకటవ తేదీన దళ్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సంయుక్త విధాయక్ దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉగ్రసేన్ (ఎస్ ఎస్. పి.)ను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఆదివారం జరిగిన సమన్వయ సంఘం సమావేశంలో రాజీనామా చేశారని, అట్టి విషయాలు ప్రస్తావించి, దళ్ భాగస్వామ్య పార్టీలలో కొన్ని కొరిన కారణంగా, శ్రీ చరణ్‌సింగ్ అనధికారంగా చేశారని అయిన చెప్పారు.

అయితే వాస్తవ విషయాలను మరుగుపరచి, పూర్తిగా పరిష్కరించగా, ఇవి ముఖ్యమంత్రి శ్రీరామ్ సుభాష్ ప్రకటన చేయడం మిక్కిలి దురదృష్టకరమని శ్రీ శర్మ అన్నారు.

ముఖ్యమంత్రిని బహిరంగంగా విమర్శించి, ఆయనచేత రాజీనామా చేయించి, కొత్త నాయకుని ఎన్నుకు చేయాలని ఇటీవల కాలంలో సంయుక్త విధాయక్‌దళ్‌లోని కొన్ని భాగస్వామ్య పార్టీలు తీవ్రంగా యత్నించాయని అయిన చెప్పారు.

పరిణామంగా ఆత్మగౌరవం నిలబెట్టుకొనడం కోసం, దళ్‌కు కొత్త నాయకుని ఎన్నుకోవడం జరిపించాలని శ్రీ చరణ్‌సింగ్ దళ్ సమన్వయ సంఘాన్ని కోరారని అయిన తెలిపారు.

కనీసపు కార్యక్రమం అమలు చేయడమే ప్రస్తావించి, కార్యక్రమంలో పెక్కు అంశాలను అమలుచేయడం జరిగిందని, మరికొన్నింటిని ప్రస్తుతం అమలు పరుస్తున్నారని, అక్కినని అచరణ సాధ్యంకావనివని శ్రీ శర్మ తెలిపారు.

గ్రామస్థాయి కార్యకర్తల సంఘం

విశాఖ జిల్లా కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జనవరి 23— జిల్లా గ్రామ స్థాయి కార్యకర్తల సంఘం వర్క్ సభ్య సమావేశం ఇటీవల అనకాపల్లిలో జరిగినది.

ఈ కింద వారిని కార్యనిర్వాహక వర్గం సభ్యులుగా నూతన సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శ్రీ టి. ఎ. రమణ - అధ్యక్షులు, శ్రీమతి పి. వి. సుబ్బలక్ష్మి - ఉపాధ్యక్షులు, శ్రీ బి. దర్మరాజు - కార్యదర్శి, శ్రీ వి. ఎం. వీర్రా - సంయుక్త కార్యదర్శి, శ్రీ ఎ. వి. రమణ కోశాధికారి.

సబ్బవరం సమితిలో కుటుంబ నియంత్రణ

విశాఖపట్నం, జనవరి 23 — సబ్బవరం, అనకాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు శ్రీ శంకరరావు, శ్రీ సూర్యారావు, వారు దివిసీమలోని ఆఫీసరు శ్రీ నాగేశ్వరరావు సూర్యనారాయణ వర్యవేక్షణలో ఇటీవల కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో 1,200 వేసెక్టమీ ఆపరేషన్లు చేశారు. ఈ కార్యక్రమం కింద రు. 30 వేలు ఖర్చుపెట్టారు.

కొత్తూరులో పశు సంరక్షణ వారోత్సవాలు

విశాఖపట్నం, జనవరి 23 — ఇటీవల ఇక్కడి ప్రభుత్వ వైద్యశాల నూపరెంటెండెంటు కొత్తూరులో పశుసంరక్షణ వారోత్సవాలు నిర్వహించారు. శ్రీ ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పాలు, వాటి నుంచి లభించే పోషక పదార్థాలు ఏవిధంగా ఆరోగ్యానికి అవసరమో శ్రీ వాసుకిరామ్ ఎక్స్‌టెన్షన్ వివరించారు.

పారం సూపరింటెండెంటు శ్రీ నారాయణరావు ప్రసంగిస్తూ పశు సంపద 20 శాతం ఎక్కువ మనదేశంలో వుందని, మనం అదే శాతం పాలు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నామని, ఇది పరిశీలించగల విషయమని అన్నారు. ఎతి మానిసి, కనీసం ఎదిమంది పాలు పరిశీలించగా ఎనిమిది పాలు మాత్రమే లభ్యమవుతున్నాయని అయిన తెలిపారు.

20 మంది యువకుల బృందం పర్యటన

గోహతి, జనవరి 23—ఫిబ్రవరి 2వ తేదీ నుంచి సెలవులలోపాటు ఎనిమిది ప్రాంతాలలో ఇరవై మంది యువకుల బృందం పర్యటిస్తుంది. ఈ పర్యటనను అస్సాం ప్రభుత్వం ఏర్పరచినట్లు తెలిసింది. యువకులతో మమేకమై వారి భాషా సేవకు ప్రోత్సాహంగా ఈ పర్యటన ప్రధానం చేయడం జరుగుతుంది. [illegible] ఆనోళ్ళహానుపు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు అధ్యక్షుడు శ్రీ కె. వి. రమణమూర్తి ప్రసంగించారు.

శ్రీ సోహెచ్. ఎస్. బ్రహ్మణ్యం

[illegible] జనవరి 23— [illegible] అలూరా మండలానికి చెందిన సమీపస్థ నివాసస్థలాలలో హిందీ భాషా ప్రచారకులు శ్రీ [illegible] వెంకటేశ్వరరావుకి [illegible] ఆయన్ని ఇటీవల తేకిపుడలో [illegible] ఆరోగ్యరీత్యా వారికి పిప్పుగా చదు. [illegible] ఈ కార్యక్రమాన్ని 1908 లో స్థాపించారు. శ్రీ గుండిమెట్ల ఎంకటరెడ్డి కనీస పరిశీలనం సమర్పించి అయిదు వేల ఉత్తమ గ్రంథాలను బహుమతి చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు [illegible] అలూరా [illegible] అధ్యక్షత వహించారు. [illegible] అధ్యక్షత వహించారు. [illegible] శ్రీ [illegible] నిర్వాహకుడు [illegible] ప్రసంగించారు.

మిర్చి ఉత్పత్తి దారుల సమస్యలు

పరిశీలనకు కేంద్ర పెట్రోలియం రసాయనాల సహాయ మంత్రి శ్రీ రఘురామయ్య హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 22— పొదులపాడు గ్రామంలో సమితి సహకారంతో నడ్డించబడుతున్న ఒక రోజు కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు.

ప్రాథమిక పరిశ్రమల భవనానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పెదూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.

అనంతరం కాకుమాను పంచాయితీ సమితి ప్రెసిడెంట్ శ్రీ నల్లపనేని కోటేశ్వరరావు అధ్యక్షతన గ్రామ బహిరంగసభ జరిగినది.

గ్రామ సర్పంచ్ శ్రీ దిక్కి వెంకటేశ్వరరావు స్వాగతం చెబుతూ, పాఠశాల భవన నిర్మాణానికి గ్రాంట్లు లభ్యం చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గిరిజనం దీపావళి పండుగలో పాల్గొనడానికి తాము సిద్ధంగా వున్నామని. అందువల్ల పండనివి పిల్లలకు పాఠశాలలు కట్టించి, అదికోసం ప్రత్యేక రైతులను కట్టించి, ఇక్కడ రసాయనిక ఎరువులు రైతులు వాడకంలో, సక్రమమైన ధరలకు పుష్కలంగా లభించాలని

శ్రీ పరిపేటి సత్యనారాయణ తొలుత మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ రఘురామయ్య గ్రామంలో ఏకరాగానే మేళతాళాలతో అపూర్వ స్వాగతం చెప్పి, అభివృద్ధి ఎతాకాలతో, పూలమాలలతో సన్మానించి ఊరేగించారు. ఊరేగింపు సభ్యులతో జరిగింది.

గొపాలపురంలో గ్రంథాలయం

ఎల

శాంతి సంభాషణలకు అమెరికా ప్రయత్నం

జాన్సన్ సూచనను హానోయ్ తిరస్కరించినా కొనసాగిస్తున్నట్టు విదేశాంగశాఖ ప్రకటన

వాషింగన్, జనవరి 23—

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రతిపాదనలను తిరస్కరించినప్పటికి, శాంతి సంభాషణల విషయంలో హానోయ్ వైఖరిని తెలుసుకొనడానికి అమెరికా తన కృషిని కొనసాగించ గలదని విదేశాంగ శాఖ తెలియజేసింది.

ప్రెసిడెంట్ జాన్సన్ లాస్ అంబోవియోలో జేసిన ప్రతిపాదన హాస్యాస్పదంగా వున్నట్టు హానోయ్ చెప్పడం విదారకరమని విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్టు మెక్లోస్కీ పేర్కొన్నారు.

హానోయ్ అధికారం ఎత్తక మొన్న చేసిన వ్యాఖ్య జాన్సన్ గత బుధవారంనాడు చేసిన సూచనను ఉత్తరవియత్నాం తిరస్కరించిన కనుగడినికివిదర్శనమనిఅయిన పేర్కొన్నారు.

దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ విమర్శ

సైగాన్ జనవరి 23—శాంతి సంభాషణలకు ఉత్తర వియత్నాం విరించిన షరతులు ఆమోదయోగ్యమైనవి కావని, అక్రమమైనవని దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయెన్ వాన్ థియూ విన్న ఇక్కడి ప్రకటించారు.

దక్షిణ వియత్నాం, దాని మిత్రరాజ్యాలు శాంతిని అభిలషించడం లేదని దాంతో మిమిత్తం ఉత్తర వియత్నాం ఆమోదయోగ్యంకాని షరతులను విధించినదని దక్షిణ వియత్నాం ప్రెసిడెంటు గుయెన్ వాన్ థియూ వియత్నాం ఉగాదిసందేశంలో పేర్కొన్నారు.

తమ సైనిక ఎత్తుగడలు విఫలం కావడంతో ఉత్తర వియత్నాం. వియత్నాంగ్ గెరిలాలు రాజకీయ పోరాటానికి సిద్ధపడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

కంబోడియా భూభాగంలోకి అమెరికా సేనల అక్రమప్రవేశం

జనవరి 18 వ తేదీన కంబోడియా భూభాగంలోకి అమెరికా దక్షిణవియత్నాం గ్రామ సైనికులు 70 మీటర్లమేరకు చొచ్చుకొని వెళ్ళినట్టు అమెరికా విదేశాంగశాఖ విన్న అంగీకరించింది.

కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్ వివరణ

అటావా, జనవరి 23— అమెరికా విమానదాడులను నిలిపివేస్తే వియత్నాంపై కెనడా ప్రతిపత్తి ఇవ్వడం సాధ్యమవుతుందని కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్ తెలియ జేశారు.

కంబోడియా-దక్షిణ వియత్నాం సరిహద్దులో అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం కార్యకలాపాల విస్తరణకు అవకాశం లేదని ఆయన అన్నారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి జార్జిబ్రౌన్ ప్రకటన

లండన్, జనవరి 23— వియత్నాం శాంతి సంభాషణల విషయంలో అవసరమైతే రహస్య చర్చలు జరిగేలవని విదేశాంగ మంత్రి జార్జిబ్రౌన్ నిన్న చెప్పారు.

జాన్సన్ సిద్ధాంతాలపై లేబర్ పార్టీలో తమ ఎక్కువమంది విమర్శకులకు సమాధానం చెబుతూ శాంతి సాధనకు తొందరలేని ఓపిక అవసరమని తాను భావిస్తున్న పక్షంలో కమ్యూనిస్టు దోరణి ప్రశ్నలు అడగాలదు బ్రౌన్ సలహా ఇచ్చారు.

మాస్కోలో ప్రధాని విల్సన్ వియత్నాం సమస్యను గురించి చర్చించగలరా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడానికి బ్రౌన్ నిరాకరించారు.

39 మంది ఉత్తరవియత్నాం సైనికుల మృతి

సైగాన్, జనవరి 23— సైగాన్‌కు దాదాపుగా 420 మైళ్ళ దూరంలో కోంతుమ్ప్రదేశం స్థానిక సమీపంలో మొన్న జరిగిన పోరాటంలో 39 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్లు అమెరికా సైనిక ప్రతినిధి నిన్న ఇక్కడ చెప్పారు.

పేర్కొన్న సమీపంలో మొన్న జరిగిన దాడులలో 14 మంది మెరైన్సు మరణించగా, 48 మంది గాయపడినారు.

హానోయ్‌పై ముందుగా విమాన దాడుల విరమణ

వియత్నాం సమస్య పరిష్కారానికి అవసరమని యుగోస్లావియా, భారత నాయకుల భావన

న్యూఢిల్లీ, జనవరి23.వియత్నాంసమస్య పరిష్కారం కనుగొనడానికి చర్చలు తీసుకొనే ముందు హానోయ్‌పై అమెరికా విమాన దాడులను నిలిపివేయవలసిన అవసరంకలదని యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో శాంతి రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్‌కు వ్రాసి చెప్పారు.

ప్రెసిడెంట్ టిటో గౌరవార్థం రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ వారు పై విధంగా పేర్కొన్నారు.

వియత్నాంపై ఇండియా వైఖరిని భారత రాష్ట్రపతి జాకిర్‌హుసేన్ పునరుద్ఘాటిస్తూ, ఈ విషయంలో రాజనీతిజ్ఞులు వివేకంతో వ్యవహరించ గలరన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

అమెరికా తమ విమాన దాడులను విరమించి సంప్రతింపుద్వారా వియత్నాం సమస్య పరిష్కరించ-లసిన సమయం అన్నప్రస్తుతమైనదని టిటో పేర్కొన్నారు.

పశ్చిమఆసియా సమస్యపై ఆందోళన

వాయవ్యఆసియా ఎత్తిన ఆసియా పరిణామాలపట్ల ఆందోళన వెలిబుచ్చారు. ఆ ప్రాంతంలో నుసిని శాంతి నెలకొనాలని రెండుదేశాలుఅభిలషిస్తున్నట్టు వారు పేర్కొన్నారు

ఇండో-పాక్ సంబంధాలు

పొరుగు దేశమైన పాకిస్తానుతో అన్ని సమస్యలకు శాంతియుత పరిష్కారం కనుగొనడానికి కాశ్మీరుతో ఒప్పందం తొడ్రడగలదని ఇండియా ఆశిస్తున్నట్టు డాక్టర్ జాకిర్ హుసేన్ అన్నారు.

న్యూఢిల్లీలో త్వరలో జరిగనున్న ఐక్యరాజ్యసమితి వర్తక, అభివృద్ధి విషయాల సమావేశ ప్రాముఖ్యాన్ని గురించి నాయకులిద్దరూ నొక్కి చెప్పారు.

అభివృద్ధి చెందిన దేశాలు ఈ మహాసభ విజయవంతం కావడానికి తొడ్రడగలవన్న ఆశాభావాన్ని టిటో, జాకిర్ హుసేన్‌లు వెలిబుచ్చారు.

అంతర్జాతీయ పరిస్థితిని మెరుగుపరచడంలోను, నిస్సైనికీకరణను నెలకొల్పడంలోను అలిసదేశాలు ప్రముఖపాత్ర కలదని రెండు దేశాల అధినేతలు అభిప్రాయపడినారు.

రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొనడానికి ఢిల్లీ వచ్చిన రాజస్థాన్ జానపద నృత్య కళాకారులు ఒక గిరిజన నృత్యం రిహార్సల్ జరుపుతున్న దృశ్యం

బెంగాల్ ప్రభుత్వానికి అసెంబ్లీలో మెజారిటీ లభించకపోతే....

మధ్యంతరం ఎన్నికలకు కాంగ్రెసు పార్టీ సిఫారసుచేస్తుందని అతుల్యఘోష్ ప్రకటన

కలకత్తా జనవరి 23 —

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో మిశ్రమ ప్రభుత్వానికి తగిన మెజారిటీ లభించనిపక్షంలో మధ్యంతరం ఎన్నికలు జరపవలసిందిగా కాంగ్రెసు పార్టీ సిఫారసు చేయగలదని శ్రీ అతుల్యఘోష్ నిన్న ఇక్కడ చెప్పారు

న్యూఢిల్లీ నుంచి నిన్న రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చిన సందర్భంలో పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

కాంగ్రెసు, పి. డి. ఎఫ్. ఆ నుంచి 31 మంది శాసనసభ్యులు రాజీనామాచేయగలరన్న తిరుగుబాటు కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. శ్రీ అతోఘోష్ బెదరింపులపై వ్యాఖ్యానిస్తూ, ఆయనతో చర్చలు జరపాలన్న అభిప్రాయం తనకు లేదని, అయితే మంత్రివర్గ వ్యవహారాలను గురించి ఏ ఇతర కాంగ్రెసు నాయకులతో అయినా చర్చలకు తాను సిద్ధమేనని శ్రీ అతుల్యఘోష్ తెలియజేశారు.

మంత్రివర్గం విస్తరణకు కొంతమంది యత్నించవచ్చునని, అయితే, కాంగ్రెసుకు సంబంధించినంత వరకు మంత్రివర్గం విస్తరణ వుండబోదని అయిన అన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి

జనవరి 27 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రేట్ల కంగా ప్రజలు ఆందోళన ప్రారంభించిన నాటి నుండి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి డాక్టర్ పి. సి. ఘోష్ నిన్న సీనియర్ ఉద్యోగులతో చర్చలు జరిపారు.

ఈ ఉద్యమం సందర్భంలో గైకొనవలసిన చర్యలను గురించి వీరు చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు.

ప్రంట్ ప్రభుత్వాన్ని పదవ రెండవ దశలో గైకొన్న చర్యల ఎదురులోనే మూడవ దశలో కూడా తొలి చర్యలను గైకొనగలమని ఈ సమావేశానంతరం ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

శ్రీమతి రేణువక్రవర్తిపై కేసు

డిసెంబర్ 19 వ తేదీన 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు తర్యలను ఉల్లంఘించి, దుడ పిదుద్దంగా సమావేశాలు జరిపినందుకు పార్లమెంటు మాజీ సభ్యురాలు శ్రీమతి రేణు చక్రవర్తి, మరి 205 మంది మహిళలపై కేసు పెట్టారు.

కాంగ్రెసుపట్ల ప్రజల విశ్వాసం: కబీర్ వివరణ

మహాత్తర చర్చిలాల కాంగ్రెసు కొంత కాలం ప్రతిపక్షంలో వున్న త్వరలో ప్రజా విశ్వాసం చూరగొనగలదని ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ చెప్పారు.

అయితే, దానికి సంస్కరణ అవసరమని అయిన అన్నారు.

దాదాపాలం అధికారంలో వుండి, అధికారంలోకి ప్రమాణాలు ఎదురోయినందువల్ల గత జనరల్ ఎన్నికలలో తాను దాని ఓటమికి కృషి చేశాను కాని, కాంగ్రెసు పార్టీని సర్వనాశనం చేయాలన్న లక్ష్యంతో కాదని పి. టి. ఐ. విలేకరితో శ్రీ కబీర్ చెప్పారు.

దాని నుంచి కాంగ్రెసు పార్టీ గుణపాఠం నేర్చుకొనగలదని తాను అభిప్రాయపడి, పార్టీలో సంస్కరణ జరిగిన పక్షంలో అది కాంగ్రెసు పార్టీకి మాత్రమేకాక, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్నంతకే దోహదకారి కాగలదని అయిన అన్నారు.



ఇండియన్ యుగోస్లావియా రాయబారి డాక్టర్ సావ్‌కోకోమర్

శీఘ్రంగా వాణిజ్య నౌకా వాహక శక్తి పెంపుదల

ఆర్థిక సర్వతోముఖాభివృద్ధికి అత్యవసరమని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 23—

దేశార్థిక సర్వతోముఖాభివృద్ధికి వాణిజ్య నౌకల పరిమాణాన్ని అత్యవసరమని నేడిక్కడ కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు స్పష్టం చేశారు.

అఖిల భారత వాణిజ్య నౌకా వ్యాపారుల ప్రథమ వార్షిక సమావేశపు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ రావు ఇలా అన్నారు :

"స్వదేశీ ఎగుమతి ప్రణాళిక అమలు నాటికి భారత దేశానికి మొత్తం 10 లక్షల టన్నుల కన్నా వాణిజ్య నౌకలు మాత్రమే కలవు ప్రణాళిక అంతిమ సంవత్సరంలో నాటికి వాణిజ్యంలో మరుగాడు 13 శాతాన్ని మన దేశమే సరఫరా చేయవలసి వుంటుంది. కాగా నేడు మొత్తం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం ఇండియాకు 17 వ స్థానంకలదు మరి కొద్దికాలంలోనే 10 లక్షల టన్నుల మేర అవసరమవుతుంది. అయితే ఇప్పటికే ప్రపంచ నౌకాయాన రంగంలో 1,00 శాతం మార్పు.

"ఈ ఎత్తిన పని భారత వాణిజ్య నౌకాయానరంగ అభివృద్ధికి పెంపొందించ వలసి అత్యవసరం.

"మన భారత అవసరాలదృష్ట్యా ప్రపంచపు ప్రస్తుత కొత్త నౌకల నిర్మాణం గురించి కూడా మనం ఆలోచించాలి. ఎగుమతి దిగుమతి వర్తకాలను మరింత పెంచడానికి తగినన్ని నౌకలు కొనుగోలు చేయడానికి తగినన్ని నౌకలు కొనుగోలు చేయడం, 2 జాతీయ యూరోపియన్ సమ్మేళనాలు ఆచరణలోకి రావడం వల్ల ఈ పథకాలు అమలుకు ఎదురుతున్నాయి. అధికార భాషా సమస్యను ఎత్తిచూపడానికి అయి రాజకీయ పక్షాల నాయకులలో కూడిన ఉన్నతస్థాయి సంఘాన్ని భారతప్రభుత్వం ఏర్పాటు చేయాలి."

ముందు ఖనిజాలను రవాణా చేయడానికి అధిక భారీ నౌకలను సేకరించడం, ప్రయోగం మార్కెటింగ్ పోటీని ఎదుర్కొనడానికి ఈ ఎర్త్ దోహదకరం కాగ మరి 3 ఇప్పటి సరుకు నౌకాసర్వీసులను పటిష్ఠం చేయడం; 4 ఇప్పుడు పిస్సింగ్‌సర్వీసులు అసమగ్రంగా వున్న మార్గాలకు కొత్త నౌకా సర్వీసులను ప్రవేశపెడ్డం.

శ్రీ బిర్లా సందేశం

వాణిజ్య నౌకాయానరంగంలోని అవ్యవస్థను శ్రీ యం. ఎస్. బిర్లా తన సందేశంలో భారతీయవర్తకుల రవాణా రేట్లు సరసంగా, లాభకరంగా వుండేటట్లు చూడడం తమ విధిగా భావించాలని చెప్పారు. పడవలు నౌకా యజమానులను విజ్ఞప్తి చేశారు.

అన్నాం కాంగ్రెసు నాయకుడు శ్రీ రూ దినెహ్ బహుమతి

సైగాన్, జనవరి 23— అన్నాం ప్రసిద్ధ కాంగ్రెసు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ యూనాధ్ బ్రహ్మ గోల్వారా పట్టణంలో విలేకరులతో అనుమతిలేకుండా పట్టణాలలోకి రాకపోకలు సాగించే దర్శనాలు ఉగ్రవాదులు ఈ పనులను రవాణా చేయడానికి తగినన్ని లాంచీలు నౌకలను సేకరించడం; 2 జాతీయ యూరోపియన్ సమ్మేళనాలు అమలుపరచడం వల్ల ఈ పథకాలు అమలుకు ఎదురుతున్నాయి. అధికార భాషా సమస్యను ఎత్తిచూపడానికి అయి రాజకీయ పక్షాల నాయకులతో కూడిన ఉన్నతస్థాయి సంఘాన్ని భారతప్రభుత్వం ఏర్పాటు చేయాలి."

సూక్ష్మాళ్లలో ద్విభాషా పథకం

మద్రాసు అసెంబ్లీలో అధికార తీర్మానానికి ముఖ్యమంత్రి అన్నాదురై సవరణ

మద్రాసు, జనవరి 23 —

అధికార భాషల సవరణ బిల్లును, దానికి సంబంధించిన తీర్మానాన్ని పార్లమెంట్ ఆమోదించడంవల్ల రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించడానికి మద్రాసు అసెంబ్లీ అత్యవసర సమావేశం నేటి ఉదయం ప్రారంభమైంది.

దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. నెడుంచెళియన్ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

ఈ తీర్మానానికి డి. ఎం. కె. కాంగ్రెసు, కమ్యూనిస్టు, స్వతంత్ర, ముస్లింలీగ్, సి. పి. ఐ. తమిళ అనుకూల వర్గం సభ్యులు మొత్తం ఎనిమిది సవరణలు ప్రతిపాదించారు.

రాష్ట్రంలోని పాఠశాలలలో త్రిభాషా ఫార్ములాకి బదులు రెండు భాషలను తప్పనిసరి. ఇంగ్లీషు ప్రవేశపెట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై అధికార సవరణను ప్రతిపాదించారు.

ఎస్. సి. సి. లో హిందీ ఉత్తర్వులను రద్దుచేయాలని కూడా ముఖ్యమంత్రి ప్రతిపాదించిన సవరణలో విజ్ఞప్తి చేశారు.

వారిని ఆలోచించమని కోరుతూ సభలో తమిళనాడులో ఎస్. సి. సి. యిబ్బందులు రద్దు చేయవలసినదిగా అ సవరణలు స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని ఆరు సవరణలు చేయడం ద్వారా రాష్ట్రంలో చేర్చిన 14 పాఠ్యపుస్తకాలను ఎదురు ప్రతిపత్తి ఇవ్వడానికి అ సవరణలు కోరారు.

వాళ్లమీద అధికారులు సవరణలు తీసుకు, దానికి సంబంధించిన తీర్మానం దేశ భద్రతను, గుంటూరు వారి దారిదీయగలదని అ సవరణలో పేర్కొన్నారు.

కాంగ్రెసువారు ఎనిమిది సవరణలు ప్రతిపాదించారు. మొదట ఎనిమిదవ సవరణలో ప్రముఖ నాయకుడు శ్రీ కె. కామరాజ్ ఇలా పేర్కొన్నారు.

"దేశంలో వివిధ ప్రాంతాలలో భాషా ఉద్యమాలు జరుగుతున్నాయి. అధికార భాషా సమస్యను ఎత్తిచూపడానికి అయి రాజకీయ పక్షాల నాయకులతో కూడిన ఉన్నతస్థాయి సంఘాన్ని భారతప్రభుత్వం ఏర్పాటు చేయాలి."

ఏలేరు రిజర్వాయర్

త్వరలో పనిప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 23— ఏలేరు రిజర్వాయర్ పథకాన్ని త్వరలో చేపట్టనున్నట్టు ముఖ్యమంత్రి తనకు తెలియజేశారని కాకినాడకు చెందిన శ్రీ పైడి సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) మొన్న ఇక్కడ విల్లడించారు.

తాను ముఖ్యమంత్రిని మొన్న మండపేటలో (టూవెంట్రీ) జరిగిన కార్యక్రమంలో కలుసుకొని సంప్రతించినప్పుడు ఆయన ఈ సందర్భంలో ఈ విషయం చెప్పారని, ఆ సమయంలో అక్కడనే వున్న జిల్లా కలెక్టరుకు వివరాలు సేకరించాలని ఆదేశించారని కూడా శ్రీ మూర్తి వివరించారు.

ముల్లా సంఘం నివేదిక

సంక్షోభానికి సమర్పిస్తారట

హైదరాబాద్, జనవరి 23— భూముల స్వాధీన చట్టాల అమలు తీరును పరిశీలించడానికి ఏర్పాటు చేయబడిన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. ముల్లా నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ భూస్వాములు, ప్రభుత్వ ప్రయోజనాలకు ఎక్కడ కాలంలో భంగం రాకుండా చూడడమే తమ సంఘం ముఖ్య కర్తవ్యమని చెప్పారు.

మార్చి 31 వ తేదీనాటికి సంఘం తన నివేదికను సమర్పించగలదని, ఈ సంవత్సరం చివర నాటికి సమర్పించగలదని అయిన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పర్యటన పూర్తికావడంతో ఈ సంఘం తమదర్యాప్తులో ప్రధానమైనదాన్ని పూర్తి చేసింది

ఇంతవరకు తాము పర్యటించిన రాష్ట్రాలలో సేకరించిన వివరాలను బట్టి రాష్ట్రాలకు తాము ఈ చట్టం క్రింద వచ్చే అధికారాలను మించి ఎక్కువ అధికారాలను చేపట్టినట్లు శ్రీ ముల్లా చెప్పారు.

కొండ వెంట్లమల్లిలో పోలీసులచే గాలిలోనికి కాల్పులు

ఘర్షణ పడుతున్న రెండు వర్గాలను చెదరగొట్టడానికై

హైదరాబాద్ జనవరి 23— అనంతపురం జిల్లా కొండవడ్డమల్లిలో ఘర్షణ పడుతున్న ఇరువర్గాల వారిని చెదరగొట్టడానికి శనివారం పోలీసులు గాలిలోనికి కాల్పులు జరిపినట్టు నిన్న ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారం ప్రకారం తెలుస్తున్నది.

తమదాదాపడుతున్నవారు తమ కోపాన్ని పోలీసులపైకి మళ్ళించి, రాళ్ళు విసరడం వల్ల ఒకపోలీసు గాయపడ్డాడని. కాల్పుల వల్ల ఒకరు గాయపడినట్టు ఈ సమాచారం ద్వారా తెలుస్తున్నది.

డాక్టరు బి. గోపాలరెడ్డి ఆంధ్ర పర్యటన వివరాలు

లక్నో, జనవరి 23— ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి 28 వ తేదీన ఇక్కడ బయలుదేరి రైలులో 30 వ తేదీ ఉదయానికి హైదరాబాద్ చేరుకొంటారు. 31 వ తేదీ ఉదయం కారులో నాగార్జున సాగరి వెళ్ళి తిరిగి సాయంత్రానికి హైదరాబాద్ చేరుకొంటారు.

ఫిబ్రవరి ఒకటి రెండు తేదీలలో హైదరాబాదులో వుంటారు. మూడవ తేదీ ఉదయం రైలులో కాకినాడ వెళతారు. అక్కడి నుంచి కారులో పరంగిల్లువెళ్ళి, తిరిగి రాత్రికి కాకినాడ నుంచి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు వెళతారు.

నాల్గవ తేదీ ఉదయం నెల్లూరు చేరి, అక్కడినుంచి కారులో కావలి వస్తారు. అయిదవ తేదీ ఉదయం మద్రాసు వెళ్లి తిరిగి ఆరవ తేదీ మధ్యాహ్నం దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో లక్నో వస్తారు.

భీమవరంలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు

భీమవరం, జనవరి 23—స్థానిక త్యాగరాజ భక్త సభవారి ఆధ్వర్యాన 20 వ తేదీ నుంచి శ్రీ త్యాగరాజ, నారాయణదాస, దాసూరి, శ్రీ కృష్ణార్జున ఆరాధనోత్సవాలు త్యాగరాజ మందిరంలో నిర్వహిస్తున్నారు.

మొన్న ఉదయం శ్రీ తుమ్మిడి రంగనాయకులు నాదస్వరంతో శ్రీ త్యాగరాజ స్వామి ప్రతిమకు చిత్రపటాలను పురవీధులలో ఊరేగించారు. భక్తులు హరికథలు చెప్పారు. సాయంత్రం శ్రీ గుండు ఎల్లి రామ్మూర్తి గానం, రాత్రికి శ్రీ తెలిదేవర కృష్ణమూర్తి హరికథా కాలక్షేపం జరిగాయి.

మొన్న ఉదయం శ్రీ తుమ్మిడి రంగనాయకులు నాదస్వరంతో శ్రీ త్యాగరాజ స్వామి ప్రతిమకు చిత్రపటాలను పురవీధులలో ఊరేగించారు. భక్తులు హరికథలు చెప్పారు. సాయంత్రం శ్రీ గుండు ఎల్లి రామ్మూర్తి గానం, రాత్రికి శ్రీ తెలిదేవర కృష్ణమూర్తి హరికథా కాలక్షేపం జరిగాయి.

అధ్యాపకులపై పోలీసుల అత్యాచారం

బెంగుళూరు యూనివర్సిటీ వైస్-చాన్సలర్ వివరణ

బెంగుళూరు, జనవరి 23 —పోలీసులు ఉద్యోగ స్వాతంత్ర్యాన్ని, వ్యక్తిత్వాన్ని కూడా ఉల్లంఘించి, యూనివర్సిటీ కార్యాలయంలో కూడా ప్రవేశించారని, విద్యార్థులనేకాక, అధ్యాపకులను కూడా కొట్టారని బెంగుళూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆరోపించారు.

200 మందికి గాయాలు

విద్యార్థులకు పోలీసులకు మధ్య నిన్న జరిగిన గొడవలపాలు జరిగిన సంఘటనలో సుమారు 200 మంది గాయపడ్డారు. వారిలో 112 మంది పోలీసులుకాగా, 40 మంది కాలేజీ విద్యార్థులు.

పోలీసు కాల్పులలో ఎవరూ గాయపడలేదు డిప్యూటీ పోలీసు కమిషనర్ తెలిపారు.

26 మంది అరెస్టు

నిన్న అల్లర్ల సందర్భంగా 26 మందిని అరెస్టు చేయడం జరిగిందని. వారిలో 20 మంది విద్యార్థులేనని డిప్యూటీ పోలీసు కమిషనర్ తెలిపారు.

ఇద్దరు డిప్యూటీ కమిషనర్లు, నలుగురు అసిస్టెంట్ కమిషనర్లు గాయపడినట్లు ఆయన తెలిపారు. 23 పోలీసు వ్యానులు, ఏడు జీపులు, 30 లారీలు ధ్వంసం, 15 బెంగుళూరు సిటీ (బస్సీపోర్టు సర్వీసు బస్సులు ధ్వంసం చేయబడినట్లు ఆయన చెప్పారు.

వైస్ చాన్సలర్ ఆరోపణ

తన అనుమతి లేకుండా పోలీసులు యూనివర్సిటీ ఆవరణలో ప్రవేశించడం ద్వారా పరాతంత్ర్యాన్ని, వ్యక్తిత్వాన్ని కూడా ఉల్లంఘించి, యూనివర్సిటీ కార్యాలయంలో కూడా ప్రవేశించారని, విద్యార్థులనేకాక, అధ్యాపకులను కూడా కొట్టారని బెంగుళూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆరోపించారు.

పోలీసులు గ్రంథాలయంలో ప్రవేశించి, అక్కడి పుస్తకాలు చదువుకొంటున్న విద్యార్థులను కూడా కొట్టారని, పోలీసులు హాస్టల్‌లోకూడా ప్రవేశించారని, యూనివర్సిటీ కార్యాలయాలను ఎదురుగావున్న ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీలు కూడా కొట్టబడ్డాయని వైస్-చాన్సలర్ తెలియజేశారు.

వైస్ చాన్సలర్ ఈ వివరాలను హోం మంత్రి, ఇతర అధికారులకు తెలియజేశారు.

ఈ సంఘటనలు జరిగిన వెంటనే హోం కార్యదర్శి యూనివర్సిటీ కార్యాలయానికి వచ్చి, వైస్-చాన్సలర్‌తో చర్చలు జరిపారు.

తాను అక్కడి కొందరు విద్యార్థులతో మాట్లాడుతూ వుండగా రెండు రాళ్ళు వచ్చి తన ప్రక్కనే వున్న రిజిస్ట్రారు పడ్డ ఎడ్డాయని. తాను, రిజిస్ట్రార్ అదృష్టవశాత్తు అమాయకులమని వైస్ చాన్సలర్ చెప్పారు.

ఈ వ్యవహారమంతా కేవలం పోలీసు రాజ్యంగా జరిగినదని అయిన అన్నారు.

తాను పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కలుసుకొని దాడికి వివరిస్తుండగా, పోలీసులు విద్యార్థులపై రాళ్ళు విసరడం తాను స్వయంగా చూచానని అయిన చెప్పారు.

విద్యార్థులు రాళ్ళు విసరడాన్ని కూడా వైస్ చాన్సలర్ ఖండించారు.

ప్రిన్సిపాల్ గదిలో నెత్తురు మరకలు

ప్రిన్సిపాల్ గదిలో నేలపై, తలుపుల మీద నెత్తురు మరకలు వున్నాయి. గదిలోనుండి వగిలిన గాజుసామాను చుట్టూరా పడివున్నట్టు, గదిలోకి వెళ్ళి చూసిన పి. టి. ఐ. విలేకరి ఒకరు తెలియజేశారు.

పోలీసు సబ్ఇన్‌స్పెక్టరులు గత రాత్రి విలేకరులతో మాట్లాడుతూ, ప్రిన్సిపాల్‌ను కొట్టింది లేదని, పోలీసులు వివిధ గాలలో ఎలకు వెళ్ళిన విషయం తాను దర్యాప్తు జరపనందువల్ల వున్నదని అన్నారు.

వైస్ చాన్సలర్ వారిని ఒక కారును విద్యార్థులు ధ్వంసం చేయకుండా కాపాడడానికి పోలీసులు ఆపడం లోపికి వెళ్ళకుండా నివారించడానికి హాస్టలు కాపాడడానికి వచ్చిన ఎస్పీ వైస్ చాన్సలర్ గొయల్ అన్నారు ఆ కారులో వున్నారని, వారు తెలియచేశారు.

శ్రీ ఎస్.టి.రామారావు

విజయవాడ, జనవరి 23— ప్రముఖ సినీనటులు శ్రీ ఎస్. టి. రామారావు ఆరోగ్యం పరిగా లేదని, ప్రచారమైన వార్తలలో యథార్థం లేదని ఆయన సంపూర్ణారోగ్యంతో వున్నారని. అయిన నేడే హైదరాబాద్ నుంచి విజయవాడ మూంగ్ విమిత్తం వెళ్ళారు. ఆయన ఆరోగ్యాన్ని గురించి ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని శ్రీ విజయా పబ్లిసిటీ వారు తెలియజేస్తున్నారు.

తెలుగు సాహితి సమితి

విజయవాడ, జనవరి 23— స్థానిక ఎ. పి. రెడ్డి హైస్కూలులో స్థానికంగల తెలుగు సాహితి సమితి మొదటి సమావేశం మొన్న జరిగింది. శ్రీ అమరంపల్లి శివగిరిరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో తెలుగు సాహితి సమితి వారి "ఉదయరేఖ" త్రైమాసపత్రికను అవధ్రారినా దేవర కొండ విష్ణుకృష్ణశర్మ ప్రసంగించారు. కార్యదర్శి వడ్లమాని సమరణతో సమావేశం ముగిసింది. వ్యాసరచనకు పి. టి. శ్రీ దేవర కొండ [illegible] కార్యక్రమాలు తెలుపు బహుమతి వచ్చినది.

శ్రీ వాణీసాహిత్య పజిల్సు నం. 3. యొక్క విజేతలు

కీ సొల్యూషన్‌తో సరియైన జవాబులు పంపిన ఈ దిగువ పోటీదారులు 5 గురికి ప్రథమబహుమతి మొత్తం రూ. 350 లు సమానముగా పంచడమైనది.

1 ఎస్. కృష్ణమూర్తి, కర్నూలు. 2. దాట్ల వెంకటేశ్వరరాజు. తంగేడు. 3. జి. రాజేశ్వరరావు హనుమకొండ. 4 ఎల్. వెంకయ్య, జనగామ. 5. పి ఎల్లయ్య, రామచంద్రపురం.

ఒక తప్పు జవాబులు పంపిన యీ దిగువ పోటీదారులు 13 గ్గురికి రెండవ బహుమతి మొత్తం రు. 200లు సమానముగా పంచడమైనది.

1. జె రామనాథరాయుడు, తిరుపతి.2 . ఏ విమల, కొత్తగూడెం. 3 యూరంకి లక్ష్మీప్రసన్నకుమారి, తుని. 4 ఎస్. కృష్ణమూర్తి, కర్నూలు. 5 ఎస్. శ్రీమతి, కర్నూలు. 6 డి వి. ఎల్. నరసింహారావు, కళ్ళేపల్లిరావుపేట (నెల్లూరు). 7. ఎం. వి. రామకోటేశ్వరరావు. పంతగుర్రిపాడు (గుంటూరు). 8. ఎల్. వెంకట్రావు, జగ్గయ్యపేట. 9. అం. బాలకిషన్, కాకినాడ. 10 ఎం. చంద్రశేఖరరావు, కర్నూలు 11. పి వీరస్వామి వరంగల్. 12. ఎం దేవనాయుడు. కర్నూలు, 13 పి. ఎల్లయ్య, రామచంద్రపురం.

రెండు తప్పుల జవాబులు పంపిన యీ దిగువ పోటీదారుల 36 మందికి మూడవ బహుమతి రు. 100 లు సమానముగా పంచడమైనది.

1 జె రామనాథరాయుడు, తిరుపతి. 2. ఏ వెంకటేశ్వర్లు. కొత్తగూడెం. 3 ఎ. సుగుణ కొత్తగూడెం. 4 జె సూర్యనారాయణ అద్దా . 5 కె వసుధేశ్వరి ఆంధ్ర కర్మ ఎగ్రి ఇంజ్, కర్నూలు రిసర్చ్ కోట నెల్లూరు). 6 యం రాజగోపాల్ (పీడర్) కడప. 8 ఎం. డి. షా ఫారూక్ అలీ కడప 9 పొన్నా వెంకయ్య కడప. 10 కె నాగదర్శనం తురి. 11 కె. సత్యావతి(టీచర్) విజయవాడ. 12 జి జానకీదేవి వరంగల్. 13 పి. ఎస్. అవధాని పుదుచ్చేరి. 14 పి సుబ్రహ్మణ్య ఎర్రోడు 15 ఎస్. వెంకట్రామయ్య [

విజయవాడకు మరి రెండు పోలీస్ స్టేషన్లు

మంజూరుకు ప్రభుత్వాన్ని కోరినట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంటు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 23— విజయవాడ పట్టణానికి చెందిన భాస్కరరావుపేట మొగల్రాజపురాలలో రెండు పోలీస్ స్టేషన్లను నెలకొల్పాలని ప్రభుత్వానికి తాము సిఫారసు చేసినట్లు కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ ఎ. సుబ్బారావు ఇటీవలఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియచేశారు.

విజయవాడ పట్టణంలో తగినంత గా పోలీసులసంఖ్య లేకపోవటం లేదని, తూర్పుమండలం ప్రభుత్వానికి తెలియజేసినట్లు జరిగిందని, ఆర్థిక పరిస్థితులవల్ల మంజూరు కాలేదని అయన అన్నారు.

1967వ సంవత్సరంలో అనేక సమస్యలను ఎదుర్కొనవలసివచ్చినా జిల్లాలో కొంత శాంతిభద్రతలను తృప్తికరంగా కాపాడడం జరిగిందని అయన పేర్కొన్నారు.

1966వ సంవత్సరంలో 110 దొంగతనాలు జరిగితే, 1967లో 69 మాత్రమే జరిగాయని, ఖూనీలు 1966వ సంవత్సరంలో 41 జరిగితే, 67వసంవత్సరంలో 42జరిగాయని, అందులో 17 కేసులు ఎదారణ జరిగి శిక్షలు విధింపబడ్డాయని, మరి 12 కేసులు ఎదారణలో వున్నాయని అయన అన్నారు.

గత సంవత్సరం నవంబరు నెలలో విజయవాడ పట్టణంలో అతివాదు, మితవాద కమ్యూనిస్టు పార్టీల విభేదాలవల్ల రెండు ఖూనీలు జరిగాయని సంవత్సరమ్యాక గ్రిగొడంవల్ల పరిస్థితులు అదుపులో కి వచ్చినట్లు జరిగిందని సూపరింటెండెంటు అన్నారు.

దోపిడీలు, ఎత్తుల దొంగతనాలు మరలైన వేరాలు యథాతథంగానే వున్నాయని, దొంగతనాల సంఖ్య మాత్రం గతంకంటే కొద్దిగా పెరిగిందని అన్నారు.

పైర్లు పెరిగాయి, పెట్రోగాస్ తీగలు, సైకిళ్ళు దొంగిలించడాలు గతంలోకంటే తగ్గాయని అన్నారు.

కృష్ణా జిల్లాలో జూదం, వ్యభిచార గృహాలను క్రమ పద్ధతిలో నిర్వహించడం జరుగుతోందని, 1966 వ సంవత్సరంలో తగు చర్యలు అరికట్టగలిగినప్పటికి అవి మళ్ళీ తిరిగి ప్రారంభమయ్యాయని అయన అన్నారు. పవరంలో తాము ధార్మిక తీర్పు కొన్నవి. అనంతరం జిల్లా వ్యాప్తంగా దాడులు జరిపి, వాటిని అరికట్టడానికి ప్రయత్నం జరుగుతున్నదని అయన తెలియచేశారు.

రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సమావేశం

వచ్చేనెల చివరి వారంలో జరిపేడానికి నిర్ణయం

విజయవాడ, జనవరి 23— ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫర్స్ ఫెడ్ మీటింగు అధ్యక్షుడు ఫొటోగ్రాఫర్ డి ర్ల సమస్యలు పి ఖరి ఆలోచించారు. సభలు దిగ్విజయంగా నిర్వహించుటకు ఆహ్వాన సంఘం ఏర్పడినట్లు పౌర ఇండియన్ ఫొటోగ్రాఫర్, ఎయిర్ ఫ్రెస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ జావరి గిరిజయ్య ఇటీవల ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియచేశారు.

అదే సమయంలో పౌర్ ఇండియన్ ఫొటోగ్రాఫర్, ఎయిర్ ఫ్రెస్ట్ అసోసియేషన్ డి రెక్టర్ సమావేశం కూడా జరుగగలదని అయన తెలియజేశారు.

వృత్తిపరంబంధించిన ముడి పదార్థాల ధరలు ఎగిరిపోయినవి, అదనిక ఫొటోఎగ్రాఫర్లు కొనలేనంతగా లభ్యం కావడంలేదని, దిగుమతికి అనేక చిక్కులు ఏర్పడినవని, కళ ద్వారా జీవించేవారిని వృత్తిని, అవస్థలను సమాజం చేస్తున్నారని. విద్యుద్దీపానికి హెచ్చు రేటుకు సరఫరా చేస్తున్నారని, అదివారం కాక మరొక దినం స్టూడియోలకు సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని, ఈ సమస్యలను పరిష్కరించుకోవటకు కొరకు ఉన్న, డైరెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చి, వారి సానుభూతిని పొందుటకు సమావేశం ఉపయోగించాలనని శ్రీ గెరటయ్య అన్నారు.

సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, వాణిజ్యానికి సంబంధించిన వ్యక్తులతో ఫోటోలను అహ్వానించామని, రాష్ట్రంలోని ఫొటోగ్రాఫర్లు అందరు సమావేశానికి హాజరు కావలసిన అయన పిలుపునిచ్చారు.

గృహనిర్మాణ సంఘం సమావేశం

విజయవాడ, జనవరి 23— స్థానిక గృహ నిర్మాణ సంఘం సర్వ సభ్య సమావేశం 21 వ తేదీన గవర్నరుపేట దాల్ భారతి స్కూలులో జరిగినది. డాక్టరు కె. పి. ఎస్. అధ్యక్షతన అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. ఎల్. నారాయణ ప్రార్థనచేశారు. కార్యదర్శి తరఫున దూబగుంట రాధాస్వామి మూర్తి వార్షిక నివేదికను సమర్పించారు.

జనవరి నెలలో జరుగనున్న ఎన్నికల హెచ్చింపడం, రెండ్యూ అధికారులు తీసుకుంటున్న చర్యలను గర్హిస్తూ తీర్మానించారు. ఆ రోజు మధ్యలో నైజ నాయిడి తిర్నాలు మరుగు లేకుండా ఉల్లా చేయడం ప్రజా గ్రామానికి భంగం కలుగక, అ దుకు తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా స్పెషల్ ఆఫీసరును కోరుతూ కూడా నిర్ణయం తీర్మానించారు.

శ్రీ శ్రీ నందిపాడు ఉమా మహేశ్వరరావు అభినందనలతో సభ ముగిసినది.

దుర్భిక్షం నివారణకు శాయశక్తుల కృషి

నూజివీడు సభలో ముఖ్యమంత్రి వివరణ

